ఎలక్షన్ వార్ 2023

అనుదినం... జనస్వరం

వరంగల్, హనుమకొండ, ములుగు, భూపాలపల్లి, జనగామ, మహబూబాబాద్

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

08 పేజీలు | గురువారం 26 అక్టోబర్ 2023 | www.navatelangana.com



ఎడ్యుకేషన్ హబ్ కేంద్రంగా మరిపెడ..

- యూత్ సమావేశంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్

▸ వివరాలు 2 లో...



ఎన్నికల శంఖారావాన్నిమోగించిన ఎమ్మెల్యే హరిప్రియ

- పలు గ్రామ పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం

▸ వివరాలు 2 లో...

పరకాలలో.. వరుస విజయాలు సాధ్యమేనా..?

- కాంగ్రెస్ అభ్యర్థిత్వంపై సస్పెన్స్
- హ్యాట్రిక్ కోసం 'చల్లా' తండ్లాట..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి :

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పరకాల నియోజకవర్గంలో వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించిన నేతలు లేరు. 2014, 2018 ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఒకసారి టిడిపి అభ్యర్థిగా, మరోమారు టిఆర్ఎస్ అభ్యర్థిగా విజయం సాధించారు. ఈసారి మూడోసారి బిఆర్ఎస్ అభ్యర్థిగా రంగంలోకి దిగారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వం కోసం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇనుగాల వెంకట్రాంరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు పోటీపడుతుండగా, తాజాగా కాంగ్రెస్‌లో చేరిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పేరు కొత్తగా తెరపైకి వచ్చింది. ఒకట్రెండు రోజుల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఖరారయ్యే అవకాశముంది. ఇదిలావుంటే బిజెపి అభ్యర్థిత్వం కోసం డాక్టర్ కాళీప్రసాద్, గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి పోటీపడుతున్నారు. అభ్యర్థిత్వం ఖరారు కావాల్సి వుంది. పరకాల నియోజకవర్గంలో 16 సార్లు ఎన్నికలు జరగ్గా వరుసగా ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారిలో బొచ్చు సమ్మయ్య (కాంగ్రెస్), ఒంటేరు జయపాల్ (బిజెపి), చల్లా ధర్మారెడ్డి (ఒకసారి టిడిపి నుండి, మరోమారు టిఆర్ఎస్ నుండి)లు మాత్రమే. మూడోసారి 'చల్లా' బిఆర్ఎస్ అభ్యర్థిగా రంగంలోకి దిగారు. ఈసారి విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టాలని భావిస్తున్నారు.ఈసారి పోటీ హోరాహోరీగా వుండనుంది. దీంతో రాజకీయాలు మరింత వేడెక్కాయి.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పరకాల నియోజకవర్గానికి ప్రత్యేక చరిత్ర వుంది. విప్లవ రాజకీయాలకు పెట్టని కోటగా వుండేది. ఈ నియోజకవర్గంలో 16 సార్లు ఎన్నికలు జరగ్గా 6 సార్లు కాంగ్రెస్ పార్టీ, 3 సార్లు టిఆర్ఎస్, 2 సార్లు టిడిపి,

▸ మిగతా 2లో...



27న మానుకోటకు సీఎం రాక

సభా స్థలిని పరిశీలించిన మంత్రి, ఎమ్మెల్యే

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలో నిర్వహించే ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభకు భారీ సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలను తరలించి జయప్రదం చేసేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని శనిగపురం రోడ్డులో ఏర్పాటుచేస్తున్న బహిరంగ సభ ప్రాంగణాన్ని వారు సందర్శించారు. సీఎం కేసీఆర్ ఈ నెల 27 మహబూబాబాద్ జిల్లాలో పర్యటిస్తారని, సీఎం సభ కోసం పెద్ద ఎత్తున జన సమీకరణ చేయాలని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. అనంతరం సీఎం సభ ఏర్పాట్లను, వాహనాలు, జన సమీకరణ, లైట్ల ఏర్పాట్లు పరిశీలించారు. మహబూబాబాద్ నియోజకవర్గంతోపాటు పాలకుర్తి ఇల్లెందు, డోర్నకల్ నియోజకవర్గాల నుంచి భారీగా జన సమీకరణ చేయాలని సూచించారు. బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించేందుకు నాయకులకు కమిటీలు వేశారు. ఈ సందర్భంగా నెల్లికుదురు మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఎంపీ మాలోత్ కవిత, బీఆర్ ఎస్ రాష్ట ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి, ఎమ్మెల్యే సతీమణి సీతామహాలక్ష్మి, మర్రి రంగ రావు, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, ఎంపీటీసీ వెన్నఆకుల వాణీ శ్రీనివాస్, జడ్పీటీసి మెకపోతుల శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, వైస్ ఎంపీపీ వెంకటేష్, సర్పంచ్ యాదగిరి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పరిపాటి వెంకటరెడ్డి, బిక్కు నాయక్, ముత్యం వెంకన్న గౌడ్, ముఖ్య నాయకులు సర్పంచ్ లు ముఖ్య కార్యకర్తలతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటించనున్న నేపథ్యంలో ప్రజలు పెద్ద ఎత్తున కదలి రావాలని పిలుపునిచ్చారు.



ప్రజా సంక్షేమ పథకాల అమలు

బీఆర్ఎస్‌కే సాధ్యం

- రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు బీఆర్ఎస్‌కే సాధ్యమని పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని తిర్మలగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకురాలు, మాజీ వార్డు సభ్యులు సింగపురం పుష్ప అధ్వర్యంలో 8 మంది, చీమలబాయ్ తండా కు చెందిన రిస్క్ టేకెర్ యూత్ ఆధ్వర్యంలో 100 మంది మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి అన్యాయని అన్నారు. ప్రజా సంక్షేమాన్ని గుర్తించి రాబోవు ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

పార్టీకి కార్యకర్తలే పట్టుగొమ్మలు

చేర్యాల, కొమురవెల్లి ముఖ్య నాయకులతో సమావేశంలో పల్లా

నవతెలంగాణ-జనగామ



రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయానికి పార్టీ కార్యకర్తలే పట్టుకొమ్మలని జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలోని సిద్దిపేట రోడ్డు ఉషోదయ ఫంక్షన్ హాల్ లో చేర్యాల, కొమురవెల్లి మండల పార్టీ అధ్యక్షులు అధ్యక్షతన మండల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ సర్కారు చేపడుతున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలు నాయకులు బీఆర్ఎస్ శ్రేణులు ప్రజలకు వివరించాలని అన్నారు. బీఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ ఎప్పటికీ పార్టీ కార్యకర్తలకు అండగా ఉండి ఆదుకుంటారన్నారు. మూడోసారి ముచ్చటగా కెసిఆర్‌ను సీఎ గా చేసి హ్యాట్రిక్ సాధించాలని కోరారు. తాను ఎప్పటికీ నియోజకవర్గ కార్యకర్తలకు నాయకులకు అందుబాటులో ఉంటానన్నారు. ప్రజల్లోకి ధైర్యంగా వెళ్లి ప్రభుత్వ పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు చెప్పి ఓట్లు అడిగే హక్కు కేవలం బీఆర్ఎస్‌కే ఉందన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు జల్లి సిద్దయ్య, మండల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



యువత ఎటు వైపో...?

- ఎన్నికల్లో కీలకం కానున్న యువ ఓటర్లు
- 18 నుండి 39 ఏండ్ల వారిదే హవా.
- మొత్తం ఓటర్లలో సగభాగం వారే
- నమోదుకు 30 వరకు అవకాశం

నవతెలంగాణ-భూపాలపల్లి

త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో యువత ఓట్లే కీలకం కానున్నాయి. భూపాలపల్లి నియోజకవర్గంలో మొత్తం ఓటర్లలో సగభాగం వారే ఉన్నారు. 7 మండలాల్లో మొత్తం 2,68,028 మంది ఓటర్లు. ఉన్నారు. వీరిలో 18 నుంచి 39 సంవత్సరాల వారు 1,26,887మంది ఉన్నారు. గత నెలలో ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకో వడానికి అవకాశం కల్పించగా 7,809 మందికి కొత్త ఓటు హక్కు లభించింది. కాగా, ఈ నెల 4న తుది ఓటరు జాబితా విడుదల చేయగా ఇంకా చాలా మంది ఓటు హక్కు కోసం

▸ మిగతా 2లో...



దళితుడిని నగ్నంగా ఊరేగింపు అమానుషం : కేవీపీఎస్

▸ వివరాలు 2లో...

అనుదినం... జనస్వరం
2
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
గురువారం అక్టోబర్ 26 2023

ఎడ్యుకేషన్ హబ్ కేంద్రంగా మరిపెడ..

ఎమ్మెల్యే రెడ్యానాయక్

నవతెలంగాణ - మరిపెడ

డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడ కేంద్రంలోని ఎడ్యుకేషన్ హబ్ గా అభివద్ధి చెందిందని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. బుధవారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక నవీన్ రావు గెస్ట్ హౌస్‌లో పట్టణ కేంద్రం పరిధిలో ఉన్న యువకులతో రెడ్యా నాయక్ సమావేశమయ్యారు. ఈ సమావేశానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అధ్యక్షత వహించగా, ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గతంలో సోషల్ మీడియా సమావేశాలు, ఆర్ఎంపీ డాక్టర్లు, పట్టణ వ్యాపారస్తులు, ఆర్యవైశ్యుల సంఘం సభ్యులతో, పద్మశాలి కులస్తులతో, ప్రత్యేక సమా వేశాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో యువకులతో మరో సారి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. కేసీఆర్ ముఖ్య మంత్రి అయిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం యువతకు ప్రత్యేక ప్రాధా న్యత ఇస్తుందని పేర్కొన్నారు. బీసీ రుణాలు, మైనార్టీ రుణాలు, దళిత బంధు లాంటి పథకాలతో పాటు అనేక సంక్షేమ పథకాలతో ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధిని సాధిస్తున్నామ న్నారు. ఇక్కడ అత్యధికమైన పేదలు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు చెందిన ప్రజలకు విద్య వైద్యం అందుబాటులో ఉండాలనే సంకల్పంతో అభివృద్ధి చేశామన్నారు. బీసీ గురుకులం, ఎస్సీ, ఎస్టీ గురుకులాలు, ఇంటర్మీడియట్ కాలేజ్, డిగ్రీ కాలేజ్, ఇతర ప్రైవేటు కాలేజీలో కూడా ప్రభుత్వ అనుమతి ఇచ్చిందని గుర్తు చేశారు. మరిపెడ మండల కేంద్రంగా ఎడ్యుకేషన్ హబ్ గా కేంద్రంగా మారిందన్నారు. అంతేగాక పేదలందరికీ వైద్యం అందు బాటులో ఉండాలని వంద పడకల హాస్పిటల్ ఇటీవల మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో శంకుస్థాపన చేసినట్లు వివరించారు. ఎన్నికల అనం తరం టెండర్ కాంట్రాక్టర్ ద్వారా పనులు ప్రారంభిస్తారన్నారు. మున్సిపా లిటీ పట్టణానికి ఇప్పటికే 55 కోట్లతో అభివద్ధి చెందుతున్న పట్టణంగా జిల్లాలో మరిపెడ ముందంజలో ఉందన్నారు. ఇన్ని రకాలుగా అభివద్ధి చేస్తున్న నాకు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో డోర్నకల్ అసెంబ్లీ నియోజక వర్గం నుండి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తరుణంలో గెలవాలని యువత బీఆర్ఎస్ వైపు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డోర్నకల్ యువ నేత డిఎస్ రవిచంద్ర, మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోతు సింధూర కుమారి, వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ జి వెంకన్న, మాజీ ఎంపిటిసి సభ్యులు పట్టణ బిఆర్ఎస్ నాయకులు గంధసిరి అంబరీష, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పల నాగేశ్వరరావు, నాయకులు పానుగోత్ వెంకన్న, బాలాజీ, వార్డు కౌన్సిలర్లు, ఇతర విభాగాలకు చెందిన నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఎన్నికల శంకారావాన్ని మోగించిన ఎమ్మెల్యే హరిప్రియ

పలు గ్రామ పంచాయతీలలో ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-బయ్యారం

ఇల్లందు నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత హరిప్రియ నాయక్ బుధవారం మండలంలో ఎన్నికల శంఖారావాన్ని మోగించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రతి చోట ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు మహిళలు. మండలంలోని కాచనపల్లి గ్రామపం చాయతీలోని రావన్నపేట, కిష్టాపురం, మోట్లగూడెం, కాచినపల్లి, మూల పోచారం గ్రామాల్లో గడపగడపకు వెళ్తూ ప్రచారం చేశారు. నామలపాడు గ్రామపంచాయతీలో రాయికుంట గ్రామంలో ఎన్నికల ప్రచారం చేశారు. కొత్తపేట గ్రామపంచాయతీలో ఎస్టీ కాలనీ, కొమరం భీం కాలనీ, బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ, గంధంపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం చేశారు. మరికొన్ని గ్రామపంచాయతీలో రాత్రి వరకు ఎన్నికల ప్రచారం చేయనున్నారు. ఈ ప్రచారంలో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ మాట్లా డుతూ...ఈ రోజు ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిన తరువాత ప్రతి ఇంటికి నీళ్లు, ప్రతి ఎకరానికి నీళ్లు, 24 గంటల ఉచిత విద్యుత్ మనకు ఇస్తూ తెలంగాణలో పోడు భూముల పట్టాలు ఇచ్చాడని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే ఇల్లందును అభివృద్ధి చేసుకున్నామని, ఇంకా అభివృద్ధి చేసుకునేందుకు మీకు సేవ చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్‌పర్సన్ కుమారి ఆంగోత్ బిందు, మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ తాత గణేష్, మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

దళితుడిని నగ్నంగా ఊరేగించడం అమానుషం

నవతెలంగాణ - హన్మకొండ

సొయా దొంగిలించడానే నెపంతో దళితుడిని నగ్నంగా ఊరేగించడం అమానుషం అని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంగము హన్మకొండ జిల్లా కార్యదర్శి మంద సంపత్ ఖండించారు. బుధవారం రాంనాగర్ లోని కార్యా లయంలో ఆయన మాట్లాడారు. నిజామాబాద్ జిల్లా లో సొయా దొంగిలించడానే ఆరోపణతో దళిత యువకుడిని దుస్తులు విప్పించి నగ్నంగా గ్రామంలో ఊరేగించడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. బాధితుడు తప్పు చేస్తే శిక్షించడానికి చట్టాలు ఉన్నాయన్నారు. వెంటనే నిందితులపై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దూడపాక రాజేందర్, రెనుకుంట్ల చందర్, తదితరులు పాల్గొన్నారు.

రిపోర్టర్ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన,ఈనాడు రిపోర్టర్ తోకల వేణు తల్లి,పుష్పలీల ఇటీవల అనారోగ్యంతో మర ణించారు. బుధవారం ఆర్టిఐ నేత చర్లపల్లి వెంకటేశ్వర్లుగౌడ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట ఆర్టిఐ సభ్యులు రమేష్, పిఆర్టియు మండల అధ్యక్షుడు పోలు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పరకాలలో వరుస విజయాలు సాధ్యమేనా..?

2 సార్లు బిజెపి, ఒక్కోసారి సిపిఐ, జనసంఘ్, పిడిఎఫ్‌లు విజయం సాధించాయి. ఈ నియోజకవర్గంలో పరకాల, ఆత్మకూరు, సంగెం, గీసుగొండ, నడికూడ, దామెర మండలాలున్నాయి. ఇందులో పరకాల, ఆత్మ కూరు, నడికూడ, దామెర మండలాలు హన్మకొండ జిల్లా పరిధిలో వుండగా, సంగెం, గీసుగొండ జిల్లాలు వరంగల్ జిల్లా పరిధిలో వున్నాయి. పరకాల నియోజకవర్గంలో 1952లో తొలిసారి ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో పీపుల్స్ డెమొక్రటిక్ ఫ్రంట్ అభ్యర్థిగా పోటీ చేసిన జి. గోపాల్‌రెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2018లో టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన చల్లా ధర్మారెడ్డి 46 వేల 519 ఓట్ల భారీ మెజార్టీతో తన సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి కొండా సురేఖపై గెలిచారు.

రెండుసార్లు గెలిచిన ఆ ముగ్గురు..

పరకాల నియోజకవర్గంలో ఇప్పటి వరకు వరుసగా రెండుసార్లు గెలిచిన ఎమ్మెల్యేలు ముగ్గురు మాత్రమే. స్వర్గీయ బొచ్చు సమ్మయ్య (కాంగ్రెస్) 1978లో, 1983లో విజయం సాధించారు. 1985, 1989లో వొంటేరు జయపాల్ (బిజెపి), 2014, 2018లో చల్లా ధర్మారెడ్డి ఒకసారి టిడిపి నుండి మరోమారు టిఆర్ఎస్ నుండి ఎమ్మెల్యేగా గెలిచారు. మూడోసారి బిఆర్ఎస్ అభ్యర్థిగా 'చల్లా' రంగంలోకి దిగారు. ఈసారి విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టాలని గట్టి ప్రయత్నం చేస్తున్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిత్వంపై సస్పెన్స్

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వంపై నేటికీ సస్పెన్స్ కొనసాగుతుంది. పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్ కోసం నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇనుగాల వెంకట్రాం రెడ్డితోపాటు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావులు తీవ్రంగా పోటీ పడుతున్నారు. ఇటీవల నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరిన క్రమంలో పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా 'రేవూరి' రంగంలోకి దించే అవకాశముందని ప్రచారం జరుగుతుంది.

బీజేపీలో అయోమయం

బిజెపి తొలి జాబితాలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 9 నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేసినా, పరకాల, నర్సంపేట, ములుగు నియోజకవర్గాల అభ్యర్థులను ఖరారు చేయలేదు. పరకాల నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థిత్వం కోసం డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డితోపాటు డాక్టర్ కాళీప్రసాద్, డాక్టర్ సిరంగి సంతోష్ పోటీపడుతున్నారు. బిజెపి చేరికల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి నియోజకవర్గంలో బిజెపి గెలుపు కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారు.

ప్రజలకు ప్రాజెక్టుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

కాంగ్రెస్ నాయకుడు పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-మహాదేవపూర్

ప్రజలకు ప్రాజెక్టుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కాంగ్రెస్ నాయకుడు పొన్నం ప్రభాకర్ అన్నారు. జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని మేడిగడ్డ ప్రాంతంలో గోదావరి నదిపై నిర్మించిన మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ ప్రమాదంలో పడిన విషయం విధితమే. కాగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ బుధవారం ప్రాజెక్టు సందర్శనకు నాయకులు, కార్యకర్తలతో కలిసి మేడిగడ్డ ప్రాంతానికి చేరుకున్నారు. ఈ క్రమంలో 10 కిలోమీటర్ల దూరంలో బొమ్మపూర్ వెం కటేశ్వర ఆలయం వద్ద పోలీసులు వారిని అడ్డుకున్నారు. దాదాపు రెండు గంటలు అడ్డుకున్న అనంతరం ప్రాజెక్ట్ సందర్శనకు అనుమతి ఇచ్చారు. ప్రాజెక్టును సందర్శించే క్రమంలో అనుమతులు లేవని అనడంతో దూరం నుండి సందర్శించారు.



అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ... కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే విహారయాత్రలకు వచ్చినట్లు బస్సులో ప్రజలను తీసుకొచ్చి ఇక్కడ జలాలను తరలించి హుస్నాబాద్ ప్రాంతాన్ని కోనసీమ చేస్తానని చెప్పారని గుర్తు చేశారు. నేడు ప్రాజెక్టు పిల్లర్లు కుంగిపోయి ప్రమాదంలో పడిందని అన్నారు. సాంకేతిక లోపమా, డిజైన్ లోపమా అనే దానిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని అన్నారు. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ తన గొప్పతనమే కాళేశ్వరం ప్రాజెక్టు అని, నేడు ప్రమాదం జరిగాక అధికారులతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయించి కుట్ర కోణం దాగి ఉన్నదని చెప్పడం శోచనీయమని అన్నా రు. ఆదరాబాదరాగా నిర్మించిన ఇంతటి భారీ ప్రాజెక్టులో డిజైన్ లోపం ఉందడంతోనే కుంగిపోయింది అన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవలపై నిర్మాణ లోపాలను ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం దీనిపై మౌనం వహించడం వెనుక కారణాలు ఏంటో తెలపాలని అన్నారు. కేంద్రంలోని సాంకేతిక బృందాన్ని పంపించి ఇందులోని లోపాలను ఎం దుకు బయట పెట్టడం లేదో చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులు దశాబ్దాలకాలంగా ఉక్కులా నిలబడుతున్నాయని అన్నారు. ప్రజాప్రతి నిధులను కూడా సందర్శించకుండా ప్రభుత్వం ఎందుకు అడ్డుకుంటుందో తెలవని పరిస్థితి నెలకొందని అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, మేధావులు ఉన్నారు.

యువత ఎటు వైపో ?

దరఖాస్తు చేసుకోలేదు. దీంతో వారికి ఈ నెల 31 వరకు ఫాం-6లో దరఖాస్తు చేసు కునే అవకాశాన్ని కల్పించారు. వీరికి ఈ ఎన్నికల్లో ఓటు వేసే అవకాశం కల్పించనున్నారు.

భూపాలపల్లి నియోజకవర్గంలో 18 ఏళ్ల నుంచి 39 సంవత్సరాల వారు 50శాతం ఉన్నారు. మొత్తం. 2,68,028 మంది ఓటర్లు ఉండగా ఇందులో పురుషులు 1,33,461, మహిళలు 1,34,582, ఇతరులు ఐదుగురు ఉన్నారు. కాగా, 19 ఏళ్ల నుంచి 39 ఏళ్ల వయస్సు గల 1,26,887 మంది యువత ఉండగా వీరిలో యువకులు, 66, 314, యువతులు 80,569 మంది ఉన్నారు. 50 శాతంకు పైగా ఉన్న యువ ఓటర్లు గెలుపోటములను ప్రభావితం చేసేం తలా ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో కీలకం కానున్నారు. 40 నుంచి 49 ఏళ్ల వారు 56,502మంది, 50 నుంచి 58ఏళ్ల వారు 41,805 మంది, 60 నుంచి 69ఏళ్ల వారు 25,436మంది, 70 నుంచి 79 ఏళ్ల వారు 12,752 మంది, 80 నుంచి 89 ఏళ్ల వారు 3,845, 90నుంచి 99ఏళ్ల వారు 760 మంది, 100 నుంచి 109 ఏళ్ల వారు 41 మంది ఓటర్లు ఉన్నారు. కొత్తగా ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడంలో భాగంగా ఈ ఏడాది ఓటరు నమోదు కార్య క్రమం నిర్వహించగా 7,809 మంది కొత్త ఓటర్లు నమోదయ్యారు.

దగ్గర అయ్యేందుకు నేతల యత్నం...

అసెంబ్లీ ఎన్నికల్లో యువత కీలకంగా ఉండ డంతో వారిని మచ్చిక చేసుకోవడా నికి రాజకీయ పార్టీ లు ప్రయత్నాలు. చేస్తున్నాయి. యువత చూపు ఎటు వైపు ఉంటుందోనన్న ఆందోళన మొదలైంది. ఉద్యమ సమయం నుంచి 2018 ఎన్నికల వరకు యువత గులాబీ పక్షాన నిలిచింది. ఉద్యోగ కల్పన ఆశించిన స్థాయిలో లేక పోవడంతో యువత పాలకు లపై గుర్రు గా ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ ప్రత్యేకంగా యూత్ డిక్లరేషన్ ప్రక టించింది. అందులో అధికా రంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని డిక్లరేషన్లో పొందు పరి చింది. నిరుద్యోగ నిర్మూలన కాంగ్రెస్ కషి చేస్తుందని డిక్లరేషన్లో ప్రకటించింది. ఇక మిగతా పార్టీలు కూడ యువతకు చేరువ కావడానికి కస రత్తు చేస్తున్నాయి. మొత్తానికి భూపాలపల్లి నియోజకవర్గంలో యువ ఓటర్లు వచ్చే ఎన్నికల్లో కీలకంగా మారనున్నారు. వారు ఎవరికి చేయూత నిచ్చి విజయాన్ని అందిస్తారో డిసెంబర్ 3వ తేదీ వరకు వేచి చూడాల్సిందే!

ఈనెల 30 వరకు అవకాశం...

ఓటరు నమోదు చేసుకునే వారి కోసం మరో అవకాశం కల్పించారు ఈనెల 30 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు సూచించారు. ఫాం-8 ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసు కోవాలని అధికారులు కోరుతున్నారు. ఓటు నమోదు, పేరు ఉందో లేదో తెలుసుకునేందుకు ఆన్లైన్ విధా నంలో ఫోన్లో సైతం సేవలను అందుబాటులోకి తీసు కువచ్చారు. నేషనల్ ఓటర్స్ సర్వీసు పోర్టల్, మొబైల్ అనుసంధానంగా ఓటరు హెల్ప్ లైన్ యాప్, voters.eci.gov.in సీఈవో తెలంగాణ వెబ్సైట్ ద్వారా కూడా అవకాశం కల్పించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
గురువారం | అక్టోబర్ 26 2023 | www.navatelangana.com

అధికారులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలి : కమిషనర్

నవతెలంగాణ-వరంగల్

ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అధికారులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని,వరంగల్ తూర్పు ఆర్ ఓ, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశించారు. బుధవారం బల్దియా సమావేశ మందిరంలో పోలీస్ అధికారులు, ఏఆర్ ఓలతో కలసి వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఎఫ్‌ఎస్‌టీ, ఎస్‌ఎస్‌టీ, వీవీటీ ఎన్నికల వ్యయ పరిశీలన బందాలతో జరిగిన సమన్వయ సమావేశంలో ఎన్నికల నియామావళికి లోబడి సమర్ధవంతంగా విధుల నిర్వహణకు పలు సూచనలు చేశారు. సి విజిల్, సువిధ తదితర అంశాలపై నియోజక వర్గాల వారిగా సమీక్షించి సమర్ధ నిర్వహణకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 4 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను 24 గంటలు విధులు నిర్వర్తించేలా షిఫ్ట్‌ల వారీగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు, మద్యం పంపిణీ చేసి ఓటర్లను ప్రవలోభాలలో పెట్టే అవకాశం ఉందని, దీనిని నివారించేందుకు డబ్బు మద్యం తరలింపు పై గట్టి నిఘా ఉంచామని, నగరంలో ప్రవేశించే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. నగరంలోకి ప్రవేశించే మార్గాలైన జాన్ పీర్ల వద్ద , ఖమ్మంరోడ్డు నాయుడుపెట్రోల్‌పంప్ వద్ద, ఎంజీఎం సర్కిల్ అన్లిమిటెడ్ వద్ద మూడు చెక్పోస్టులను ఏర్పాటుచేసి ఎస్‌ఎస్‌టి బృందాల ద్వారా డబ్బు,మద్యం తదితర అక్రమంగా తరలించకుండా గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఏసీపీ బోనాలకిషన్, సిటీప్లానర్ వెంకన్న ఉప కమిషనర్లు కృష్ణారెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

మిత్రుని కుటుంబానికి అండగా ఉంటాం



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని ముగ్ధంపురం గ్రామానికి చెందిన పెండ్యాల అనిల్ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న పదవ తరగతి బ్యాచ్ మిత్రులు బుధవారం మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించి రూ.18500లు నగదు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని అండగా మేము ఉంటామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో గాండ్ల రాజేందర్, దేవరాజు, ప్రశాంత్, విజయ్, నరేష్, హుస్సేన్, అఖిల్, అజయ్, రజినీకాంత్, శోభన్ తదితరులు పాల్గన్నారు.

సూరిపల్లిలో దుప్పట్లు పంపిణీ



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలో సూరిపల్లి గ్రామంలో పల్లపోతుల లక్ష్మీనరసయ్య తల్లిదండ్రులు, పల్ల పోతుల సీతమ్మ మల్లయ్య, బాబాయ్ చిన్నమ్మ, నారాయణ లచ్చమ్మ, అన్నా వదినలకు కనుక లక్ష్మి రాజయ్యల జ్ఞాపకార్థంగా బుధ వారం స్థానిక ఎస్సై తోట మహేందర్ చేతుల మీదుగా నిరుపేదలకు 250 చెద్దర్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చలి కాలంలో నిరుపేదలైన వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసినందుకు పల్లె పో తుల లక్ష్మీ నరసయ్య ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్, ప్రజలు పాల్గొన్నారు.

రూ. 2.75 లక్షల గంజాయి స్వాధీనం

ఇద్దరు పై కేసు నమోదు, ఒకరి అరెస్టు

నవతెలంగాణ-నెక్కొండ

ఒడిశా రాష్ట్రం నుండి అక్రమంగా తెలంగాణ రాష్ట్రంలో విక్రయించేందుకు నెక్కొండకు రైల్వే స్టేషన్ రైలు సాయంతో చేరుకుని వెళ్తున్న ఓ వ్యక్తి వద్ద నుండి 11కిలోలు ఎండు గంజాయిని స్వాధీనం చేసుకుని, ఓ వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు సీఐ హథిరామ్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయం నెక్కొండ రైల్వేస్టేషన్ సమీపంలో ఎస్ఐ షేక్‌జానీపాషా, కానిస్టేబుళ్లరాకేష్, అన్వర్‌లు వాహనాల తనిఖీ చేస్తుండగా రైలుదిగివస్తున్న అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తిని తనిఖీ చేయగా అతని బ్యాగులో నాలుగు గంజాయి ప్యాకెట్లను గుర్తించారన్నారు. బ్యాగులో గంజాయి తరలిస్తున్న వ్యక్తిని ప్రశ్నించగా ఒడిశారాష్ట్రంలోనే గంజాం జిల్లా దౌవగాన్‌కు చెందిన గోబీందాభేహర్ అదే రాష్ట్రంలోని మల్కాన్‌గిరి జిల్లాలోని ఖాళీమెలాకుచెందిన సమీర్‌హెూల్డర్ నుండి కొనుగోలు చేసి తెలంగాణకు తరలిస్తున్నట్లు ఒప్పు కున్నాడన్నారు. స్వాధీనం చేసుకున్న రూ.2.75 లక్షలవిలువైన 11కిలోల ఎండు గంజాయిని డిప్యూటీ తహశీల్దార్ రవి ఆధ్వర్యంలో పంచనామా నిర్వ హించి వ్యక్తిని అరెస్టు చేసామన్నారు.

ఎండు గంజాయిని స్వాధీనం చేసుకుని భేహర్‌ను రిమాండ్‌కు తరలించినట్లు సిఐ చెప్పారు. గంజాయిని పట్టుకున్న ఎస్ఐ జానీపాషా, పోలీస్ సిబ్బందిని సిఐ అభినందించారు.

పన్నుల సేకరణ వేగవంతం చేయండి : కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా



నవతెలంగాణ-వరంగల్

పన్నుల సేకరణలో వేగంపెంచి నిర్దేశించిన ల క్ష్యాన్ని సాధించాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. బుధ వారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో సర్కిళ్ల వారిగా పన్నుల సేకరణ, టీఎస్బిపాస్, దస్త్రాల పరిష్కరణ, మ్యుటేషన్, తదితర అంశాలలపై అధికారులతో టౌన్ ప్లానింగ్, ట్యాక్స్ఏషన్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.98.21కోట్ల పన్ను వసూలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు కేవలం రూ. 34.21 కోట్లు వసూలు చేసారని, మిగిలిన పన్నుల సేకరణ లక్ష్యాన్ని సాధించుటకు ప్రణాళిక బద్దంగా కృషి చేయాలన్నారు. ఆస్తి పన్ను తోపాటు వాటర్‌టాక్స్‌పై శ్రద్ధ వహించాలన్నారు. ఆర్ఐల వారిగా పన్నుల సేకరణ లక్ష్యాన్ని విధించడంజరిగిందని, పక్షంరోజుల్లో పురోగతి సాధించనిపక్షంలో కఠినచర్యలు తీసుకుం టామని కమిషనర్ హెచ్చరించారు.100 బడా బాయిదారులపై ప్రత్యేక శ్రద్ధ వహించిన ఇప్పటినుండే వారి నుండి పన్నులు వసూలు చేయాలన్నారు. ఎన్నికల విధులకు సమాంతరంగా విధులు నిర్వర్తిస్తూ రెవెన్యూ సిబ్బంది క్షేత్ర స్థాయిలో పన్ను సేకరిం చేలా ప్రతి రోజు రెవెన్యూ ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌లు పర్యవేక్షించాలని ఆదేశించారు. మహానగరపరిధిలో క్షేత్ర స్థాయిలో రెవెన్యూ సిబ్బంది మ్యూటేషన్ అయిన కొత్త గృహాలను గుర్తించి అస్సెస్మెంట్, రివైజ్డ్ టాక్స్ వేసి బల్దియా ఆదాయం పెరిగేవిధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. సిటీజన్ చార్టర్‌ను పటిష్టంగా అమలు చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఖాళీస్థలాలకు ఇంటి నంబర్లు కేటాయింపు, ఆస్తి పేరు మార్పిడి, బైఫర్కేషన్, కొత్త ఆసేస్మెంట్ తదితర విజ్ఞాపనలు వినతులు, సమస్యలను గడువులోగా పరిష్కరణ జరిగే విధంగా రెవెన్యూ ఆఫీసర్లు, ఉప కమిషనర్ లు పర్యవేక్షించాలని అన్నారు.

ఎన్నికల నేపధ్యంలో ఎలాంటి అక్రమ, అనుమతి లేని గహాలు నిర్మాణాలు జరగకుండా చైన్ మెన్ లు నిత్యం క్షేత్ర స్థాయిలో పరిశీలించా లని ఆదేశించారు. టీఎస్బిపాస్ లో పెండింగ్ లో లేకుండా దస్త్రాలు సకాలంలో పరిష్కరించాలని సూచించారు.

ఈ సమీక్షలో అదనపు కమిషనర్ అనిస్ ఉర్ రషీద్, సిటీ ప్లానర్ వెంకన్న, ఉప కమిషనర్లు గొడిశాల రవీందర్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవకాశం ఇవ్వండి..అండగా ఉంటా : దొంతి



నవతెలంగాణ-చెన్నారావుపేట

ప్రజలు కలలుగన్న సామాజిక తెలంగాణ ప్రజలకు అండగా ఉంటామని నర్సంపేట కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎల్లాయగూడెం మాధవనగర్ కాలనీకి చెందిన మహిళలు, యువకులు 50కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరగా దొంతి మాధవరెడ్డి వారికి కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా కేసీఆర్ మేథోమధనం చేసి 500 మీటర్లు ఎత్తుకు కాళేశ్వరం నీటిని తీసుకెళ్లారని నిన్నటి వరకు గొప్పలు చెప్పుకున్నారని మూడేళ్ల క్రితం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పిల్లర్లు కుంగిపోగా ఇదేనా కేసీఆర్ మేథోమధనం అని నిలదీశారు. కాంగ్రెస్ హయంలో 50ఏళ్ల క్రితం నిర్మించిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, శ్రీశైలం ప్రాజెక్టు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు,నేటికీ చెక్కుచెదరలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలను కాళేశ్వరం ప్రాజెక్టుతో రూ. 1లక్ష 20 వేలకోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని విమ ర్శించారు. కేసీఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్టు ఏటీఎం అని బీజేపీ అంటుందని, అవినీతిపైఎందుకు విచారణ చేపట్టడం లేదని ప్రశ్నించారు. మిషన్ భగీరథ పేరిట రాష్ట్ర ప్రజలపై రూ.40 వేల కోట్లు అప్పుల భారంతో పాటు కనీసం నీళ్ల మాత్రం రావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కోలేపాక కుమారస్వామి, రూపిక వెంకన్న, రూపిక శ్రీను, ప్రసంగి, గడిగొప్పుల రమేష్, సద్వాల రవీందర్, కాలేపాక పద్మ, రజిత, మమత, శ్రీలత, రాజు, అల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా చల్లాను గెలిపించాలి



నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని కొమ్మాల, విశ్వనాధపురం ,నందనాయక్‌తండా, సూర్యతండా, దస్రుతండా, మచ్చాపురం, హర్జా తండా,అనంతారంగ్రామాలలో బారస ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ పోలీస్ ధర్మారావు, మండల అధ్యక్షుడు రాజుకుమార్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో చల్లా ధర్మారెడ్డిని అధికమెజార్టీతో హ్యాటిక్ ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలకార్యదర్శి చల్లా వేనుగో పాల్, సమన్వయ కమిటీ సభ్యులు పుండ్రు జైపాల్ రెడ్డి, డోలేచిన్ని, అంకతి నాగేశ్వరావు, గొనె మల్లారెడ్డి, బోడకుంట్ల ప్రకాష్,జక్కు మురళి, మండల యూత్ అధ్యక్షుడు సిరిసే శ్రీకాంత్, లెనిన్, రాజేందర్, రాజకుమార్, ఆయాగ్రా మాల అధ్యక్ష , కార్యదర్శులు, సర్పంచ్‌లు, ముఖ్య నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పెద్ది పరామర్శ



నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని మంగళవారిపేట గ్రామంలో గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మతి చెందిన ఆబోతు గౌరమ్మ మతదేహాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి బుధవారం సందర్శించి భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని అందించారు. ఆయన వెంట ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, బీఆర్ఎస్‌మండల అధ్యక్షుడు మహాలక్ష్మి నరసయ్య, సర్పంచ్‌రమేష్, ఉపసర్పంచ్ ఉపేందర్, భూషబోయినరాజు, బాలునాయక్, షేక్ మస్తాన్, యాదగిరి, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు గొంది నాగేశ్వరరావు,అహ్మద్, రజనీకాంత్‌రెడ్డి, పెద్దబోయిన ఐలయ్య, తాళ్ల పెల్లి కమలాకర్, గొందినరసయ్య, నాగలాపురం పాపయ్య, మక్కా రాములు, బొల్లు దూడయ్య, నాగినబోయిన రమేష్, చేరబోయిన రాజేందర్, పైండ్ల అనిల్, భుష బోయిన పుల్లయ్య మరియు బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఐదుగురు పేకాట రాయళ్ల అరెస్ట్

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ గ్రామంలో ఓచోట పేకాట అడుతున్నా ఐదుగురు పేకాటరాయులను అరెస్టు చేసినట్లు ఎస్సై షేక్ జానీ పాషా తెలిపారు. జన్ను రవి, మేకల అశోక్ కుమార్, గుగులోతు దేవేందర్, గుంటూరు వెంకట్ రెడ్డి, మడత గణేష్ అరెస్టుచేసి వారి వద్ద నుండి నగదు రూ.4,730, మూడు మోటార్ సైకిళ్ళు, 4 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని, వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

పోలీస్‌స్టేషన్ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఎల్కతుర్తి పోలీసు స్టేషన్‌ను వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలో త్వరలో జరగనున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికల సం దర్భంగా ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి సమస్యా త్మక పోలింగ్ స్టేషన్‌లు, రౌడీషీటర్, ట్రబుల్ మాంగర్‌లు, రాజకీయ అంశాలపై, ఎలక్షన్ సీజర్లు గురించి సమాచారాన్ని కాజీపేట ఏసీపీ డే విడ్‌రాజ్‌ను, స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్‌హెచ్‌ఓ రాజ్ కుమార్‌ని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల సిబ్బందికి సూచించారు. ఎన్నికలయ్యేంత వర కు చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రజలతో మమేకమ వుతూనే నేరస్తులపై కఠినంగానే ఉండాలని తెలిపారు.

కెఆర్.నాగరాజుకు కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండలో రెండవ డివిజన్ వంగపహాడ్ గ్రామంలో ముఖ్య కార్యకర్తల మీడియా సమావేశం బోలోబోయిన బాబు అఖిల సుమన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిన-ది ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరూరి రమేష్ ను ఓడించాలంటే కేవలం మాజీ పోలీస్ కమిషనర్ కెఆర్ నాగరాజుకు మాత్రమే సాధ్యమవుతుందని అన్నారు. కెఆర్ నాగరాజు కు టికెట్ ఇస్తే రెండో డివిజన్ కాంగ్రెస్ నాయకులు పూర్తి మద్దతు తెలిపి కెఆర్ నాగరాజును అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ రెండవ డిజైన్ వంగపాడులో శిలాఫలకాలు వేసినారు కానీ శిలలు లాగానే ఉన్నాయని అన్నారు. ఈ సమావేశంలో కెఆర్.నాగరాజుకు వర్ధన్నపేట టికెట్ ఇవ్వాలని ముఖ్య కార్యకర్తలంతా ఒక్క తాటి మీదకు వచ్చి డిమాండ్ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో బొల్ల బోయిన బాబు మడూరి కుమారస్వామి చెన్నైసుధాకర్ అరికెల్ల సుమన్ మంద రాజు ములకల పల్లి శ్రీనివాస్, ఎండి అక్బర్‌బాషా, ఎండి.రియాజ్, గండు రాజు మీరుకు కొమురయ్య మండల అశోక్ దుండ్రా మల్లేష్ సదిరం సుధీర్ గండు రాజు మొదలు వారు పాల్గొన్నారు.

సమస్యలను మేనిఫెస్టోలో చేర్చాలి

జీఎంపీఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్



నవతెలంగాణ-నర్సంపేట

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటి చేస్తున్న రాజకీయ పార్టీలు గొల్లకురుమల సమస్యలను మేనిఫెస్టో చేర్చాలని గొర్రెలు, మేకల పెంపకదారుల సంఘం(జీఎంపీఎస్) వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధు కర్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు చల్ల మల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మధుకర్ మాట్లాడుతూ గొల్ల కురమలకు గొర్రెలు పంపిణీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం మోసగించిందన్నారు. తిరిగి ఓట్ల కోసం గ్రామాలకు వచ్చే నాయకులను నిలదీయాలన్నారు. గొల్ల కురుమలకు రెండో విడుతల్లో 11600 మంది లబ్దిదారులకు ఇవ్వాల్సి ఉండగా గొర్రెల పంపిణీలో నగదుల బదిలి చేయాలన్నారు. 50 యేండ్లు నిండిన వారికి పింఛన్ ఇవ్వాలని గొర్రెల బీమా పథకం, చనిపోయిన గొల్ల కురుమలకు రూ.10లక్షల బీమా సదుపాయం కల్పించాలన్నారు. ప్రతి గ్రామంలో పశు వైద్యశాలలు, సొసైటీ భవనాల నిర్మాణానికి రూ.20 లక్షలు కేటాయించాలన్నారు. గొల్ల కురుమల సమస్యల పరిష్కారానికి రాజకీయ పార్టీలు మేనిఫెస్టోలో చేర్చాలన్నారు.

ఈ సమావేశంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు జక్క రవి, నాంచారి కుమారస్వామి, జలిక లింగన్న, పేరబోయిన నరేష్, తొగరు కుమార్, వేల్పుల అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ కమిటీ ద్వారా త్వరగా కేసులు పరిష్కారం : కలెక్టర్



నవతెలంగాణ-సుబేదారి

స్వాధీనం చేసుకున్న నగదు, ఇతర వస్తువులను తిరిగి అప్పగించాలంటే తగిన ఆధారాలు చూపించాలని, గ్రీవెన్స్ కమిటీ త్వరితగతిన కేసుల పరిష్కారం ఉంటుం దని జిల్లా ఎన్నికల అధికారి, సిక్తాపట్నాయక్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లోగ్రీవెన్స్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించా రు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రూ.50వేలకు మించి రూ.10లక్షలకు లోపు నగ, లేదా బంగారం, వెండి, ఇతర వస్తువులకు సంబంధించి ఆధారాలను కలెక్టరేట్ లోని 2వ అంతస్తు రూమ్ నంబర్ ఎస్21గల గ్రీవెన్స్ కమిటీకి అపిల్‌చేస్తే వాటిని పరిశీలించి వెంటేనే విడుదల చేస్తుందన్నారు. రూ.10లక్షల కన్నా మించిన వాటికి సంబంధించిన నగదును, బంగారం, వెండి, ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్న కేసుల్లో ఆదాయ పన్ను, వాణిజ్యా పన్నుల శాఖలకు సమాచారం అందించిన తర్వాత వారి నుండి క్లియరెన్స్ రాగానే గ్రీవెన్స్ కమిటీ విడుదల చేస్తుందని చెప్పారు. పోలీసు అధికారులు స్వాధీనం పరుచుకున్న సొమ్మును కచ్చితంగా రశీదును అందించడంతో పాటు గ్రీవెన్స్‌సెల్‌కి ఎండార్స్ చెయ్యాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, పిడి డిఆర్డిఓ శ్రీనివాస్‌కుమార్,డిసిఓ జి.నాగేశ్వరరావు, డిటిఓ జి.రాజు తదితరులు పాల్గొన్నారు.

దత్తత గ్రామాల్లో మిగిలిన పనులను వెంటనే పూర్తిచేయాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్, విద్యుత్ భవన్, నక్కలగుట్ట, హన్మకొండ, కార్పోరేట్ కార్యాలయములో బుధవారం సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నమనేని గోపాల్‌రావు, డైరెక్టర్లు వెంకటేశ్వరరావు,గణపతి,సంధ్యారాణి, మోహన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, ఆసిఫాబాద్ జిల్లాల ఎస్ఈలతో, డిఈలతో, ఎస్ఏఓలతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు మాట్లాడుతూ నిర్థిష్టమైన ప్రణాళిక ప్రకారం టార్గెట్ అనుగుణంగా మీటర్ సేల్స్ పెంచాలని అన్నారు. ఉద్యోగులు విధిగా హెడ్ క్వార్టర్స్‌లో ఉండాలన్నారు. వర్క్ ఆర్డర్స్ పూర్తి చేయాలన్నారు. కాలిపోయిన, పనిచేయని మీటర్లను మార్చాలన్నారు. గిరివికాసం, హెచ్ టి సర్వీసులు, వ్యవసాయ సర్వీసులను వెంటనే మంజూరు చేయాలన్నారు. బ్రేక్ డౌన్స్, అంతరాయాలు లేకుండా సత్వరచర్యలు తీసుకోవాలన్నారు.లైన్‌ల పాట్రోలింగ్ చేపట్టాలన్నారు. సబ్‌స్టేషన్ మెయింటెనెన్స్ ఎప్పటికప్పుడు నిర్వర్తించాలన్నారు. ట్రాన్స్ఫార్మర్ల రోలింగ్ స్టాక్ పెంచుకొవాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్ భారం పడ కుండా చూడాలన్నారు.వినియోగదారుల సమస్యలను పరిష్కరించాలన్నారు. దత్తత గ్రామాలలో మిగిలిపోయిన పనులను వెంటనే పూర్తి చెయ్యాలన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, డైరెక్టర్ (ఐపిసిఆర్ ఏసి) గణపతి, డైరెక్టర్ సంధ్యారాణి, మోహన్ రెడ్డి, ఇంచార్జ్ డైరెక్టర్.తిరుపతి రెడ్డి, సిజిఎంలు అశోక్ కుమార్, పదర్ లాల్, రాజుచౌహాన్, ఎస్ఈలు, డీఈలు, ఎస్ఏఓలు, డిఈ(ఐటి) అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొత్తగట్టు సింగారంకు చెందిన లోకలబోయిన శాంతమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించింది. బుధవారం బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి సందర్శించి ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట నాయకులు సంతోష్, రామ్మూర్తి, మొగిలి, సదానందం తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి ఆర్ఐగా ఫాజిల్ బాధ్యతలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా ఫాజిల్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం తహశీల్దారు చల్ల ప్రసాద్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి విధులలో చేరారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ మెంబర్ కందుకూరి సంజీవ్, యువకులు గౌరిశెట్టి శ్రీనివాస్, గౌరిశెట్టి రాజు, ఎస్టీ.సారంగపాణి, అశోక్, అనిల్‌లు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఫాజిల్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

క్రీడ ప్రాంగణం కబ్జాచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి : సీపీఎం



నవతెలంగాణ-ఐనవోలు

పున్నెల్ గ్రామంలోని సర్వే నెంబర్ 121లో క్రీడ ప్రాంగణం కోసం ఒక ఎకరం భూమిని కేటాయించా రు. ఈ ప్రాంగణాన్ని కొంతమంది బిఆర్ఎస్ నాయకులు అందులో ఉన్న ఆటవస్తులను తీసివేసి ఆ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య జిల్లా ఉన్నతాధికారులను కోరారు.29.9.2022 రోజున స్థానిక ఎమ్మెల్యే ప్రారంభించారు. దీనికోసం సుమారు మూడు లక్షలు కేటాయించారు. ఈ విషయము అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలిసిన పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని కబ్జాకు గురైన భూమిని రక్షించి, బాధితులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని లింగయ్య డిమాండ్ చేశారు.

లయన్ సయ్యద్ సర్ఫరాజుద్దీన్ జన్మదినం

పుస్తకాలు, స్టేషనరీ, బిస్కెట్లు పంపిణీ

నవతెలంగాణ-హన్మకొండ

లయన్స్ క్లబ్ హన్మకొండ అధ్యక్షులు లయన్ సయ్యద్ సర్ఫరాజుద్దీన్ జన్మదినం పురస్కరించుకుని జులైవాడ లోని జియాఉల్ ఉలూన్ అరబీ మదర్సాలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సయ్యద్ సర్ఫరాజుద్దీన్ 95 మంది లబ్దిదారులకు పుస్తకాలు, స్టేషనరీ, బిస్కెట్లు పంపిణీ చేశారు. పలువురు లయన్స్ మాట్లాడుతూ లయన్ సయ్యద్ సర్ఫరాజుద్దీన్ ఆధ్వర్యంలోని లయన్స్ క్లబ్ హన్మకొండ పలు సేవాకార్యక్రమాలు చేస్తుందని తెలిపారు. ఆయన పదికాలాలపాటు చల్లగా ఉండాలన్నారు. ఆయన సేవలు మరువలేనివన్నారు. ఆదర్శప్రాయులన్నారు. ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎల్ఎన్‌టీ రమేష్ బాబు, మదర్సా సిబ్బంది పాల్గొన్నారు.



అంతర్జాతీయ క్రీడలకు ఎంపికైన క్రీడాకారులకు అరూరి సన్మానం



నవతెలంగాణ-ఐనవోలు

అంతర్జాతీయ క్రీడలకు ఎంపికైన మండలం నందనం గ్రామానికి చెందిన యాకర సుప్రియ, యాకర శ్రీనాథ్‌ను వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ బుధవారం ఘనంగా సన్మానించారు. ఇటీవల హర్యానా లో జరిగిన జాతీయ స్థాయి బ్యాట్మెంట్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చి అంతర్జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వించదగ్గ విష య మన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రీడా కారులను శాలువాతో సత్కరించి అభి నందనలు తెలిపారు. రానున్న రోజుల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మరింత మెరుగైన ప్రదర్శన కనబర్చి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

త్వరలో చెక్ పోస్ట్ వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తాం

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చెక్కు పోస్ట్ వద్ద త్వరలోనే సీసీ కెమెరాలను ఏర్పాటు చేయబోతున్నామని ఎన్నికల నోడల్ ఆఫీసర్ నర్మదా అన్నారు బుధవారం మండల కేంద్రంలోని క్రాస్ రోడ్ వద్ద ఉన్న చెక్ పోస్ట్ ను పరిశీలించే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెక్ పోస్ట్ వద్ద ఉన్న అధికారుల పనితీరును పరిశీలిస్తున్నామని అదేవిధంగా వాహనాలను ఎలా తనిఖీ చేస్తున్నారు అని సంబంధిత విషయాన్ని అడిగి తెలుసుకునే కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు జిల్లాలో వివిధ మండలాలు ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ల వద్ద 11 లక్షల రూపాయలు వివిధ రకాల కారణాలవల్ల తీసుకెళుతున్నారని అన్నారు వాటికి సంబంధించిన సమర్పించి తీసుకోవచ్చని అన్నారు ఎవరైనా 50 వేల పైకి తీసుకపోవద్దని ఒకవేళ తీసుకెళ్లినట్లయితే సంబంధిత ఆధారాలు ఉండాలని అన్నారు అనంతరం పార్లమెంటు సభ్యురాలు మాలోతు కవిత వాహనాన్ని కూడా తనిఖీ నిర్వహించామని అన్నారు ఏ వాహనాన్ని వదిలిపెట్టే ప్రసక్తి లేదని తెలిపారు ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరు నడుచుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కోడి చింతల రాజు ఎంపీడీవో శేషాద్రి ఎస్సై కుల క్రాంతి కిరణ్ ఎస్ఎస్సి టీం లీడర్ కరణ్ సింగ్ హెడ్ కానిస్టేబుల్ వెంకట్రెడ్డి సిబ్బంది అశోక్ చందులాల్ యాకూబ్ ఎస్.కె గౌస్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

నవతెలంగాణ-పెద్దవంగర

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి మాట్లాడారు. అధికార పార్టీ నాయకులు వచ్చే ఎన్నికల్లో ఎన్ని కుయుక్తులు పన్నినా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమలుకు నోచుకోని వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేఖ విధానాలను, వైఫల్యాలను ప్రజలకు వివరించి సంస్థాగతంగా పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తపై ఉందన్నారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన ఎడ్ల రామచంద్ర రెడ్డి సతీమణి వద్ధాప్యంతో మతి చెందగా, బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, టీపీసీసీ మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, మండల ఇంచార్జి విజయ్ పాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రంగు మురళీ గౌడ్, అనపురం శ్రీనివాస్ గౌడ్, పూర్ణచందర్, నాయకులు పాకనాటి ఉపేందర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, సతీష్, చెరుకు సత్యం, చిలుక సంపత్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల పోలింగ్ విధులకు సిబ్బంది నియామక ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలి: కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ విధులకు సిబ్బంది నియామక ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కె.శశాంక, అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తో కలిసి పోలింగ్ కు ఎన్నికల సిబ్బంది నియామకానికి కసరత్తు విధులను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఉద్యోగ, ఉపాధ్యాయల వివరాల సేకరణ ప్రక్రియ పై సమావేశం నిర్వహించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల మానవ వనరుల నోడల్ అధికారులు ఇప్పటికే అన్ని శాఖలకు ఉద్యోగ, ఉపాధ్యాయుల వివరాలు ఇవ్వాల్సిందిగా ప్రత్యేకంగా రూపొందించిన నమూనా పత్రం జారీ చేయగా అన్ని విభాగాలలో సమాచార సేకరణ ప్రక్రియతో కూడిన నివేదికను జిల్లా కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలో రెండు నియోజకవర్గాల్లో 539 పోలింగ్ కేంద్రాలకు గాను 2,156 మంది సిబ్బంది అవసరమని అంచనా కావున మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల్లో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాలకు తగ్గట్టుగా ఎన్నికల సిబ్బందిని సమకూర్చుకోవడానికి ఒక్కో పోలింగ్ స్టేషన్‌లో ఒకరు పీవో, ఒకరు ఏపీవో, ఇరువురు పోలింగ్ క్లర్క్‌లు విధులు నిర్వహించే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రాల వారీగా విధుల కేటాయింపు, స్థానికులు, స్థానికేతరులు, సొంత నియోజకవర్గం తదితర వివరాల సేకరణ ప్రక్రియ పూర్తి చేసి ప్రత్యేక ఫార్మాట్‌లో అప్‌లోడ్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా చీఫ్ ప్లానింగ్ అధికారి,ఎలక్షన్ మ్యాన్‌పవర్ , నోడల్ అధికారి సుబ్బారావు, ట్రైనింగ్ నోడల్ అధికారి సూర్యనారాయణ, ఎలక్షన్ సూపరింటెండెంట్ పవన్, ఎలక్షన్ డి.టిలు, ఎన్. ఐ.సి.అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేయాలి: మంత్రి సత్యవతి రాథోడ్



నవతెలంగాణ-నెల్లికుదురు

ఈనెల 27వ తేదీన మహబూబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే సీఎం సభను విజయవంతం చేయాలని మండలంలో ప్రజా ప్రతినిధులను కలిసి న రాష్ట్ర గిరిజన శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యురాలు మాలోతు కవిత, మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సతీమణి, డాక్టర్ సీతామహాలక్ష్మి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నూకల నరేష్ రెడ్డి అన్నారు. మండల కేంద్ర సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి ఎంపీటీసీ వేన్నాకుల వాణి శ్రీనివాస్ వారి స్వగహంలో ప్రత్యేక సమావేశాన్ని బుధవారం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సమగ్రంగా కేసీఆర్ తోనే అభివద్ధి చెందిందని అన్నారు అన్ని రంగాలుగా నూటికి నూరు శాతం అభివద్ధి చెందుతూ వచ్చిందని తెలిపారు మహబూబాద్ జిల్లా గతంలో అభివద్ధికి ఎవరు పట్టించుకున్న దాఖలు లేవని అన్నారు నేడు కేసీఆర్ సీఎం అయ్యాకనే మన మహబూబాద్ జిల్లా ఎంతగానో అభివద్ధి చెందిందని తెలిపారు విద్య వైద్య ఆరోగ్య తోపాటు వివిధ రంగాలుగా పూర్తిస్థాయిలో అభివద్ధికి కోట్లాది రూపాయలు కేటాయించాలని అన్నారు సీఎం కేసీఆర్ కు జిల్లా ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు జిల్లా కేంద్రంలో ఈనెల 27వ తేదీన తలపెట్టబోయే సీఎం సభకు వివిధ గ్రామాల నుండి వేలాదిమందిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరినట్లు తెలిపారు రాబోయేది కూడా కేసీఆర్ ప్రభుత్వం అని ధీమా వ్యక్తం చెందారు ఈ కార్యక్రమంలో నెల్లికుదురు మండలంలోని జడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి, ఎంపిపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు, మండల పార్టీ అధ్యక్షులు పరిపాటి వెంకట్ రెడ్డి, సర్పంచ్ యాదగిరి రెడ్డి, ఎంపీటీసీ వెన్నకుల వాణీ శ్రీనివాస్ మండల అధ్యక్షుడు బత్తిని అనిల్ గౌడ్ పిఎసిఎస్ చైర్మన్ పోనుగోటి దేవేందర్ రావు మాజీ చైర్మన్ పోనుగోటి రామారావు మండల అభివద్ధి కమిటీ చైర్మన్ బిక్కు నాయక్ నాయకులు మరి రంగారావు ముత్యం వెంకన్న తో పటు రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

చివరి శ్వాస వరకు మీకోసం పనిచేస్తా: ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి



నవతెలంగాణ-కొత్తగూడ

నేను మాయ మాటలు చెప్పి పోయేదాన్ని కాదని నా చివరి శ్వాస వరకు మీ సమస్యల పరిష్కారం కోసం, మీ అభివద్ధి కోసం పనిచేస్తానని ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి బానోత్ జవహర్ లాల్ నెహ్రూ, రేన్య తండ సర్పంచ్ బానోత్ రమేష్ రాథోడ్ ల అధ్యక్షతన లంబాడీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బడే నాగజ్యోతి మాట్లాడుతూ నాకు తల్లిదండ్రులు లేకపోయినప్పటికీ ఈ సమాజం అంతా నా తల్లిదండ్రులు, నా అన్నదమ్ములు, అక్క చెల్లెలు లేనని అన్నారు. ములుగు ఎమ్మెల్యేగా గెలిచిన మరుక్షణమే సేవాలాల్ గుడికి కొబ్బరికాయ కొడతానన్నారు. ఒక ఉద్యమకారుడు నాకు జన్మనిస్తే మరొక ఉద్యమకారుడు పునర్జన్మని ఇచ్చాడని వారికి నిరంతరం కతజ్ఞురాలునై ఉంటానన్నారు. మన ఊర్లలో గుడిసెలను పక్కా ఇల్లుగా నిర్మించిన తర్వాతనే నేను ఇల్లు కట్టుకుంటానన్నారు. ఇప్పటివరకు ఎంతో మందికి అవకాశం కల్పించారని ఇప్పుడు ఒక్కసారి నాకు అవకాశం కల్పించాలని కోరారు. నేను మాయమాటలు చెప్పి పోయేదాన్ని కాదని చివరి శ్వాస వరకు మీకోసం పోరాడుతూ పనిచేస్తానని భరోసా కల్పించారు. కెసిఆర్ నాయకత్వంలో పోడు పట్టాలు, రోడ్లు, మంచినీటి సౌకర్యం, రైతుబంధు రైతు బీమా ఇలా ఎన్నో రకాల అభివద్ధి పనులను చేసుకున్నామని ఇకముందు చేసుకుందామన్నారు. మనకోసం పనిచేసేటోల్లనే మనం గెలిపించుకోవాలని మన కోసం పనిచేసే కెసిఆర్ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించుకుందామన్నారు.ములుగు నియోజకవర్గం లోని అన్ని కులాలను అన్ని వర్గాలను ఇలా ప్రతి ఒక్కరిని కలుపుకొని పోతానని నన్ను ఆశీర్వదించి ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి ములుగు ఎమ్మెల్యేగా గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ కు ములుగు ను బహుమతిగా ఇవ్వాలని కోరారు. అనంతరం మహబూబాబాద్ మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్ మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలో ఏకలవ్య గురుకులాలు తెచ్చుకున్నా%శీ%, చీకటి పల్లెలకు కరెంటు తెచ్చుకున్నాం, రోడ్లు లేని గ్రామాలకు రోడ్డు తెచ్చుకున్నాం, తండాలను గుడాలను గ్రామపంచాయతీలుగా మార్చుకున్నాం, ఇలా ఎన్నో రకాలుగా కెసిఆర్ మనకు అండదండలుగా నిలుస్తూ మనకోసం అహర్నిశలు కష్టి చేస్తున్నాడని అన్నారు.గిరిజనులమంతా ఒకటేనని మన మధ్యలో ఎటువంటి విభేదాలు ఉండవద్దని అన్నారు.కెసిఆర్ నాయకత్వంలో ముందు ముందు అభివద్ధి పథంలో నడవాలని అందుకు బడే నాగజ్యోతి భారీ మెజార్టీతో గెలిపించి ములుగు నియోజకవర్గ అభివద్ధికి బాటలు వేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ములుగు జిల్లా గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, ములుగు జిల్లా బిఆర్ఎస్ నాయకులు అజ్మీర ధరమ్ సింగ్ నాయక్, భూక్య దేవ్ సింగ్, బిఆర్ఎస్ యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు సురేష్ నాయక్, రైతుబంధు సమితి చైర్మన్ భూక్య సంతోష్, పిఎసిఎస్ డైరెక్టర్ భూక్య సురేష్, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు సురేష్ నాయకులు బానోతు వీరన్న, అజ్మీరా రాజన్న, మాలోతు నంద,సర్పంచులు రమేష్ రాథోడ్, ఇస్లావత్ బాలకష్ణ,అజ్మీర రజిత రమేష్ నాయక్,మంగమ్మ రవి, సుగుణ కిషన్ లతోపాటు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మిర్చి రైతులను వెంటనే ఆదుకోవాలి

నవతెలంగాణ-నరసింహులపేట

బొబ్బ వైరస్ వ్యాపించి తీవ్రంగా నష్టపోయిన మిర్చి రైతులను వెంటనే ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కార్య వర్గ సభ్యులు గురుగంటి మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ బొబ్బ వైరస్ కారణంగా వందల ఎకరాలను నష్టపోయిన రైతులను ఆయన కలిసి మాట్లాడారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కళ్ళు తెరిచి రైతు నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం వెంటనే చెల్లించాలని, లేని పక్షంలో రైతుల పక్షాన నిలబడి ప్రజా పోరాటాలకు కంకణం కట్టుకుంటుందని నాయకులు హెచ్చరించారు.

ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా

కలిసిన వీరారం గ్రామస్తులు

నవతెలంగాణ-చిన్నగూడూరు

మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ ను బుధవారం మరిపెడ మండలం వీరారంకు చెందిన గ్రామస్తులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు. డోర్నకల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తరుణంలో గెలుపే లక్ష్యంగా కషి చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
గురువారం | అక్టోబర్ 26 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్ లోకి చేరికలు

నవతెలంగాణ-లింగాలఘనపురం



హన్మకొండలోని తన ఇంటి వద్ద స్టేషన్ ఘనపూర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ ఉప ముఖ్యమంత్రి వర్యులు కడియం శ్రీహరి సమక్షంలో బుధవారం జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని పటేలుగూడెం గ్రామంలో బీజేపీ పార్టీ కి చెందిన బీజేవైఎం మాజీ మండల అధ్యక్షులు వెంకట్, 50 మంది యువకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పటేల్ గూడెం సర్పంచ్ దేవంద్ర - మోహన్ రెడ్డి , ఎంపీటీసీ సిద్దు గౌడ్ , మాజీ ఎంపీపీ బి.రాజు , మాజీ సర్పంచ్ లు పొన్నాల శేఖర్ రెడ్డి , కడ్దురి సోమి రెడ్డి , గ్రామశాఖ అధ్యక్షులు పెండ్లి కరుణాకర్ రెడ్డి , డాక్టర్ సుధీర్ ఉప సర్పంచ్ పొన్నాల నరేష్ తదితరులు ఉన్నారు.



పాలకుర్తి గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే

నవతెలంగాణ-పాలకుర్తి

రాబోవు ఎన్నికల్లో పాలకుర్తి గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ పార్టీ జెండానే అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని హరిజన కాలనీకి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో ప్రజలు పట్టం కట్టేందుకు సిద్ధం అయ్యారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అమలు చేస్తామని తెలిపారు. ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమార్ స్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మగాని భాస్కర్, మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్, పార్టీ నాయకులు నీరటి చంద్రయ్య, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు సోమిరెడ్డి,వార్డు సభ్యులు ఈరెంటిఎల్లయ్య,గ్రామనాయకులుఉపేందర్, యాకయ్య, కొమురయ్య, యాదగిరి, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

నవతెలంగాణ-కొడకండ్ల

కాంగ్రెస్ పార్టీతోనే గిరిజనులకు న్యాయం జరుగుతుందని ప్రజా సంక్షేమ ఫలాలు నిరుపేదలకు అందాలంటే కాంగ్రెస్ పార్టీ తో సాధ్యమని పాలకుర్తి నియోజకవర్గం పాలకుర్తి నియోజకవర్గం స్థాయి అభ్యర్థి అనుమాన ఝాన్సీ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రేగుల రేగుల తండా నర్సింగాపురం ఏనుగుల గ్రామంలోని జమ్మికుంట తండా రామవరం మొండ్రాయి చెరువు ముందు తండాలో బి ఆర్ఎస్ పార్టీ నుండి ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విఆర్ఎస్ పార్టీలో ప్రజలు విసిగి చేయండి ప్రజలు తండోపతండాలుగా స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని పాలకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సోమ నరసయ్య మండల ఉపాధ్యక్షులు మహేందర్ కొడకండ్ల పట్టణ అధ్యక్షుడు రవీందర్ ఎస్సీ సెల్ ఎస్టీ సెల్ అధ్యక్షులతో పాటు ఆయా గ్రామాలకు చెందిన గ్రామ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-నర్మెట్ట

మండలంలోని వెల్దండ గ్రామంలో దుర్గామాత ఆలయానికి సర్పంచ్ నర్రా వెంకటరమణ రెడ్డి ఎంపీటీసీ అగి రెడ్డి బుధవారం శంకుస్థాపన చేసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలంతా నీటి బిందెలతో ఆలయాన్ని జలాభిషేకం, పంచామత అభిషేకాలు నిర్వహించారు. త్వరగా పూర్తి చేస్తామని ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో, కమిటీ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటల్ని నమ్మొద్దు: ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

. నవతెలంగాణ-స్టేషన్ ఘన్ పూర్



రాష్ట్రంలో అమలవుతున్న ప్రస్తుత సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో అమలు చేసినట్లైతే తాను పోటీ నుంచి తప్పుకుంటానని, ప్రజలను మభ్యపెట్టి, అభివద్ధి చెందుతున్న తెలంగాణను అడ్డుకోవద్దని, తుపాకీ రాముడి, ఉత్తర కుమారునిమాటలు చైతన్యం కలిగిన ప్రజలు నమ్మొద్దని, ఆగం కావొద్దని మాజీ డిప్యూటీ సీఎం ఎమ్మెల్సీ కడియం శ్రీహరి విజ్ఞప్తి చేశారు. బుధవారం నియోజక వర్గ కేంద్రంలో జెడ్పీ చైర్మన్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే వారం లోపట నియోజక వర్గ ప్రజలకోసం మేనిఫెస్టో విడుదల చేస్తానని తెలిపారు. ఈనెల 28న కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని, ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా, మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ బండా ప్రకాష్, చీఫ్ విప్ వినయ్ భాస్కర్, ఎంపి పసునూరి దయాకర్, ఎమ్మెల్యేలు డా రాజయ్య, రమేష్, గుండు సుధారాణి, సుందర్ రాజ్, పార్టీ, ప్రజా ప్రతినిధులు, 30 క్లస్టర్ ఇంచార్జీ, 290 బూత్ కమిటీల కన్వీనర్లు, పార్టీ శ్రేణులు హాజరవుతారని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో అనుసారించాల్సిన వ్యూహం, ఇతర పార్టీల విమర్శలపై, తిప్పికొట్టే విధానం, తనను పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత 145 గ్రామాల్లో 40 గ్రామాలు పర్యటించానని, ప్రజల నుంచి బ్రహ్మాండమైన స్పందన వస్తుందని అన్నారు. కేవలం కేసీఆర్ నాయకత్వంలోనే సంక్షేమ పథకాలను అమలు జరుగుతాయని ప్రజలు విశ్వసిస్తున్నారని, అదే ధఢ సంకల్పంతో, ఇతర రాజకీయ పార్టీలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా, ప్రజలు వారిని ఎక్కువగా పట్టించుకోవట్లేదని అన్నారు. నూటికి నూరు శాతం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో , నియోజక వర్గంలో గులాబీ జెండా ఎగురేస్తామని ధీమా వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల వ్యవహార శైలి చూస్తుంటే నవ్వాలో, జాలి పడాలో తెలవడం లేదని, తుపాకీ రాముడు, ఉత్తర కుమారుడిగా, కేఏ పాల్ లాగా వ్యవహారుస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలచే చీత్కరించిన రేవంత్, జానారెడ్డి, జగ్గా రెడ్డిలకు, కేసీఆర్ తో పోటీనా అన్నారు. మతిస్థిమితం కోల్పోయి, విలువల్లేని రాజకీయాలు చేసే వారిని నమ్ముకునే స్థాయిలో ఇక్కడ ప్రజలు లేరని, రాయచూర్ లో కర్ణాటక రైతులు ధర్నా చేస్తున్న తీరును గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో 24 గంటల కరెంటు ఇస్తున్నారాని ప్రశ్నించారు. అందుకు భిన్నంగా పేద ప్రజలకు దోహదపడే మేనిఫెస్టో కేసీఆర్ ప్రకటించారని కొనియాడారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, రాష్ట్ర రైస్ మిల్లర్ల ఉపాధ్యక్షులు, రూరల్ జిల్లా అధ్యక్షుడు బెలిదే వెంకన్న, సర్పంచుల ఫోరం అధ్యక్షులు పోగుల సారంగపాణి, మామిడాల లింగా రెడ్డి, నాయకులు రాపోలు మధు సూదన్ రెడ్డి, అన్నం బ్రహ్మారెడ్డి, ఎంపిటిసి గన్ను నర్సింహులు, కోతి రాములు, బాలరాజు, తోట వెంకన్న, యాదగిరి, మాజీ సర్పంచ్ ఇల్లందుల ప్రతాప్, అయోధ్య, బూర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్ళకు సర్వం సిద్ధం .. కేంద్ర్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

2023-24 వానాకాలం సీజన్‌లో ధాన్యం కొనుగోళ్ళ కోసం సర్వం సిద్దం చేశామని, కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిర్లక్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై తీసుకోవల్సిన చర్యల పై సంబంధిత సిబ్బందికి నిర్వహించిన శిక్షణా తరగతుల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఐకెపి ఆధ్వర్యంలో 79, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో 92, మొత్తం 171 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు, ఈ కొనుగోలు కేంద్రాల ద్వారా ఈ సీజన్‌లో 2 లక్షల 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం నాణ్యతాప్రమాణాలను పరిశీలించిన తరువాత రైతులకు టోకెన్‌లు ఇస్తారని, దాని ప్రకారమే కోనుగోళు ు చేయాలని సూచించారు. గన్నీ సంచులు అందుబాటులో ఉంచుకోవాలని, అనువైన ప్రదేశాన్ని కొనుగోలు కేంద్రాలకు ఎంపిక చేసుకోవాలని, కేంద్రాల్లో మౌళిక వసతులైన టాయిలెట్స్, తాగు నీరు, విద్యుత్, కావల్సిన ఐరిష్, ఎలక్ట్రానిక్ యంత్రాలు తదతర సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకువచ్చే సమయాల్లో నిబంధనల మేరకు తేమ (మాయిశ్చర్) ను పరిశీలించాలని రైతులను కోరారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఓపిఎంఎస్ విధానంలో వెంటనే నమోదు చేయాలని, తద్వారా త్వరగా రైతులకు డబ్బులు చెల్లించాలని అధికారులకు సూచించారు. కేంద్రాల నిర్వహణలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, కొనుగోళ్ళలో ఏదైనా నిర్లక్ష్యం జరిగితే సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయ అధికారులు, పౌరసరఫరా శాఖ అధికారులు, ఐకెపి, మార్కెటింగ్ శాఖలు క్షేత్ర స్థాయిలో కేంద్రాల ఏర్పాటును పర్యవేక్షించాలని చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించడానికి హమాలీలు, లారీలను సిద్దంగా ఉంచుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూం, హెల్ప్‌లైన్ నం.6303928718ను ఏర్పాటు చేశామని, నిత్యం అక్కడ సిబ్బంది అందుబాటులో ఉంటారని, ధాన్యం కొనుగోలులో, తరలింపులో ఏదైనా సమస్య ఉంటే ఫిర్యాదు చేయాలని సూచించారు. జిల్లాలో కేంద్రాలను ఒకటి, రెండు రోజుల్లో ప్రారంభిస్తామని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, డిఆర్‌డిఒ మొగులప్ప, డిఎస్ఒ రోజారాణి, డిఎం ప్రసాద్, డిఎంఒ నేరేందర్‌రెడ్డి, ఎపిడి నూరొద్దీన్, రైస్ మిల్లర్లు జయహరి, ముత్తయ్య, అశోక్, వెంకన్న, మహిళా సంఘాల ప్రతినిధులు, డిపిఎంలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచార సామగ్రి పంపిణీ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని నెల్లుట్ల గ్రామంలో జడ్పీటీసీ కార్యాలయం లో క్లస్టర్ 1 ఇంచార్జ్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు మండల జడ్పీటీసీ గుడి వంశీదర్ రెడ్డి సమక్షంలో ఎన్నికల ప్రచార నిమిత్తం కొత్తపల్లి బీఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ గ్రామశాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రచార సామాగ్రిని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు జగిల్లాపురం యాదరిగి , బూత్ కన్వీనర్ జనగాం యాదగిరి , మండల సోషల్ మీడియా కన్వీనర్ గాదెపాక విష్ణు ,కో కన్వీనర్ వంగ శ్రీనివాస్ , పార్టీ సీనియర్ నాయకులు జనగాం సురేష్ ,గ్రామ సోషల్ మీడియా కన్వీనర్ దాసరి రాజేష్ ,మెంతన అంజయ్య, ఇస్మాల్ లు పాల్గొన్నారు.



7

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

జయశంకర్

ములుగు - భూపాలపల్లి

గురువారం | అక్టోబర్ 26 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ 6గ్యారెంటీలపై ప్రచారం



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని దేంద్రవాడలో బుధవారం ప్రజలకు తెలంగాణ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాల గురించి గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు పథకాల గ్యారెంటీ కార్డులను పంపిణీ చేశారు. రాష్ట్రంలోని పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని నాయకులు అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో హామీలు అన్ని అమలు చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆశ్రార్ ఖురేషి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అజాస్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాగవేంద్ర, సీనియర్ నాయకులు వామన్ రావు, యూత్ కాంగ్రెస్ నాయకులు సోహైల్, చాంద్, నదీమ్, ముకీద్, మునావర్, తదితరులు పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు

- డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య

నవతెలంగాణ - ములుగు



జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించాలని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య అన్నారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ విపిన్‌తో కలిసి రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను బుధవారం. ఆయన సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇస్తున్న సేవలు గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా సిబ్బంది సమయపాలన పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. గైర్హాజరైన వారు ఫార్మసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్ కు మెమోలు జారీచేయాలని ఆదేశించారు. అనంతరం సర్వాపూర్, కొత్తూర్, జంగాలపల్లి, ఇంచర్ల, పత్తిపల్లి తదితర సబ్ సెంటర్లను సందర్శించారు. చిన్నారులకు ఇస్తున్న టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. నిర్లక్ష్యం వహిస్తున్న కొత్తూరు ఉప కేంద్రం,ఇంచర్ల ఉపకేంద్రం ఏఎన్ఎంలకు మెమోలు ఇవ్వాల్సిందిగా వైద్యాధికారిని ఆదేశించారు. చిన్నారులకు అవసరమైన అన్ని రకాల టీకాలను అందుబాటులో ఉంచాలని అన్నారు. టీకాల కోసం చిన్నారులను తీసుకొచ్చిన ప్రతి తల్లికి నాలుగు రకాల కీలక అంశాలను తెలియచేయాలని అన్నారు. అత్యవసర పరిస్థితికి సంబంధించి ఏఈఎఫ్ఐ కిట్టు మైంటైన్ చేయాలని ఆదేశించారు.ఆశ కార్యకర్త తన పరిధిలో ఉన్న ప్రతి అర్హత కలిగిన చిన్నారుల లిస్టు తయారు చేయాలని, ముందు రోజే దానిని ఏఎన్ఎంకి ఇవ్వాలని అన్నారు. అనంతరంఉపకేంద్రంలో ఉన్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రిజిస్టర్‌లను, రిపోర్టులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎన్ఎం తిరుపతమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడి రాజీనామా...

- నేడో రేపో కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం?

నవతెలంగాణ-గణపురం

మండలంలోని కర్కపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు పొట్ల నగేష్ పార్టీ సభ్యత్వానికి బుధవారం రాజీనామా చేశాడు. నేడో రేపో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలిసింది. కాగా నాలుగు రోజుల క్రితం పరశురాంపల్లి బీఆర్ఎస్ సర్పంచ్ తాళ్లపల్లి మంజుల భాస్కరరావు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. గణపురం మండలంలో కొందరు బీఆర్ఎస్ నాయకుల ఒంటెద్దు పోకడ మూలంగా పార్టీ సభ్యత్వాలకు రాజీనామా చేస్తున్నట్లు వారు తెలిపారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి కూడా తమకు గౌరవం ఇవ్వడం లేదని, దీంతో మనస్థాపానికి గురై రాజీనామా చేసినట్లు తెలిపారు. త్వరలో కర్కపల్లి గ్రామస్తులతో మాట్లాడి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ -మంగపేట

మండలంలోని బోరునర్సాపురం గ్రామానికి చెందిన పలువురు బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. పీఏసీఎస్ డైరెక్టర్ నర్రా శ్రీధర్ ఆధ్వర్యంలో బోరు నర్సాపురం గ్రామానికి చెందిన రజక సంఘం నాయకులు నూతిలకంటి శంకర్‌తోపాటు మరికొంతమంది పార్టీలో చేరారు. వారికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో, మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ, రైతు బంధు జిల్లా సభ్యులు పచ్చ శేషగిరావు, మాజీ జెడ్పీటీసీ సిద్ధంశెట్టి వైకుంఠం, జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు, వాలీబాబా,మైనార్టీ మండల అధ్యక్షులు అఫ్జల్, మండల నాయకులు, అయూబ్, యర్రంశెట్టి రామకృష్ణ, అన్వర్ మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల మేరకు నామినేషన్ దాఖలు చేయాలి

- అభ్యర్థి వ్యయ నిర్వహణకు నూతన బ్యాంకు ఖాతా ప్రారంభించాలి
- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

రాబోయే అసెంబ్లీ ఎన్నికలో పోటీ చేసేందుకు నామినేషన్ దాఖలు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని, అన్ని డాక్యుమెంట్లతో పకడ్బందీగా నామినేషన్ దాఖలు చేయాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా సూచించారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో లో నామినేషన్ దాఖలు, స్క్రూటినీ అంశంల పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలో పోటీ చేయాలనుకునే అభ్యర్థులు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనల పాటిస్తూ నవంబర్ 3 నుంచి నవంబర్ 10వ తేదీ వరకు పని దినాల్లో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల లోగా రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయాలని అన్నారు.



ఎన్నికల ప్రక్రియ సంబంధించి సాంకేతిక కారణాలతో చాలా కేసులు సుప్రీం కోర్టు లో నమోదవుతున్నాయని, వీటిలో అత్యధికంగా నామినేషన్ ప్రక్రియ సంబంధించి అంశాలు ఉంటున్నాయని అన్నారు. నామినేషన్ ప్రక్రియ పకడ్బందిగా జరిగేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థి ఎన్నికల వ్యయ నిర్వహణ కోసం ప్రత్యేక నూతనంగా జాతీయ బ్యాంక్ ఖాతా ప్రారంభించాలని, బ్యాంకు ఖాతా అభ్యర్థి పేరు మీద లేదా అభ్యర్థి, ఎన్నికల వ్యయ ఏజెంట్ పేరు మీద సంయుక్తంగా రూపొందించవచ్చని అన్నారు. నామినేషన్ దాఖలు చేసే సమయంలో అభ్యర్థి కొత్త పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకుని రావాలని, పార్టీ కండువాలు, టోపీలు, నల్ల కళ్ళ అద్దాలు వాడేందుకు వీలు లేవని, నామినేషన్ ఫామ్స్, అఫిడవిట్ ఫారం, క్రిమినల్ కేసులు వివరాలు, అకౌంట్ బుక్ లెట్స్, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, వ్యయ పుస్తకాల వివరాలు నామినేషన్ రోజు అందజేయడం జరుగుతుందని అన్నారు. నామినేషన్ వేసే సమయంలో ఎన్నికల వ్యయ ఏజెంట్స్ వివరాలు అందజేయాలని, 3 వాహనాలకు మాత్రమే రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అనుమతించబడుతుందని, అభ్యర్థి 4 మొత్తం 5 సభ్యులకు మాత్రమే ఆర్ఓ ఛాంబర్‌లోకి అనుమతిస్తారని అన్నారు. అభ్యర్థి ప్రపోజల్ చేసే వారు అదే నియోజకవర్గం నుండి ఓటరు కావాలని, రిజిస్టర్డ్ పార్టీ వారికి 1 ప్రపోసర్, రిక్యాగ్నేషన్ పార్టీ వారికి 10 మెంబెర్స్ ప్రపోజర్స్ ఉండాలని అన్నారు. నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థిపై ఏమైన క్రిమినల్ కేసులు నమోదు అయి ఉంటే వాటి వివరాలు మూడు సార్లు ప్రముఖ దినపత్రికల లో నిర్ణీత నమూనా ఫారంలో ప్రకటించాలని, అభ్యర్థి రోజు వారి ఎన్నికల ఖర్చులు నిర్ణీత గడువు లోగా అంద చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జల్లా ఎస్పీ కిరణ్ ఖారే, రెవెన్యూ డివిజన్ అధికారి రమాదేవి, డీఎస్పీ రాములు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అండగా ఉంటాం : కాకులమర్రి

నవతెలంగాణ-మంగపేట

పార్టీలకు అతీతంగా నియోజకవర్గంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉండి అండగా ఉంటామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు అన్నారు. బుధవారం మండలానికి వచ్చిన లక్ష్మణ్‌బాబు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎండీ యూనస్ సతీమని భద్రుణ్ణిశ ఇటీవల అనారోగ్యంతో మరణించిగా విషయం తెలుసుకుని వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మి నారాయణ, రైతు బంధు జిల్లా సభ్యులు పచ్చ శేషగిరిరావు,



జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు, వాలీబాబా , మాజీ జడ్పీటీసీ సిద్ధంశెట్టి వైకుంఠం, పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్ నర్రా శ్రీధర్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అఫ్జల్, మండల నాయకులు,అయూబ్, పద్మారావు,అన్వర్ ,భాస్కర్ రావు, వెంకటేష్, నర్సింహాలు, తదితరులు పాల్గొన్నారు.

నాగజ్యోతి గెలుపు కోసం కృషి చేయాలి : బీఆర్ఎస్

నవతెలంగాణ - ములుగు

నాగజ్యోతి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలని మండల ఎన్నికల ఇన్‌చార్జి సాంబారి సమ్మరావు, మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి పిలుపునిచ్చారు. వెంకటాపూర్ మండలంలోని గుర్రంపేట గ్రామంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. మూడు మండలాల ఇన్‌చార్జి సమ్మారావు హాజరై మాట్లాడుతూ.. ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ప్రతి కార్యకర్త గడపగడపకు వెళ్లి పార్టీ మేనిఫెస్టో వివరించాలని అన్నారు. మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి ప్రజలను మభ్యపెడుతూ



అధికారం అనుభవించి దేశాన్ని వెనక్కి నెట్టిందన్నారు నేడు బీఆర్ఎస్ కుటుంబ పాలనని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మండల సమన్వయ కమిటీ సభ్యులు గై అశోక్, ప్రసాద్ రెడ్డి, నడిగోట్టు సుదర్శన్, ఉమ్మడి సాంబయ్య, మండల శ్రీధర్ రెడ్డి, భాష వేణి జ్ఞానేందర్, ఎస్సీ సెల్ ములుగు జిల్లా అధ్యక్షులు రామిల్ల రాజేందర్, మాజీ ఎంపీపీ నర్సింగరావు, నరిగె రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కేటీపీపీలో నిలిచిపోయిన విద్యుత్తు ఉత్పత్తి

నవతెలంగాణ-గణపురం

కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం మొదటి దశ 500 మెగావాట్ల ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి బుధవారం నిలిచిపోయింది. బాయిలర్ ట్యూబులు లీకేజీ కావడంతో ఉత్పత్తి నిలిచిపోయినట్లు తెలిసింది. సాంకేతిక లోపాన్ని ఇంజినీరింగ్ అధికారులు సరి చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీ ములుగు అసెంబ్లీ నియోజకవర్గ కో - ఆర్డినేటర్లుగా కూచన రవళిరెడ్డి, గొల్లపెల్లి రాజేందర్‌గౌడ్

నవతెలంగాణ - ములుగు

కాంగ్రెస్ పార్టీ ములుగు అసెంబ్లీ నియోజకవర్గ కో - ఆర్డినేటర్లుగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కూచన రవళి రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్‌లను పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ బి మహేష్ గౌడ్ బుధవారం ప్రకటించారు. హైదరాబాద్ లోని గాంధీ భవన్ నుండి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ నియోజక వర్గ కో - ఆర్డినేటర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా, ములుగు నియోజక వర్గ అసెంబ్లీ కో - ఆర్డినేటర్లుగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కూచన రవళి రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్ నియమితులయ్యారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
గురువారం | అక్టోబర్ 26 2023 | www.navatelangana.com

పుట్ట మధు గెలుపు ఖాయం : బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మదుకర్ గెలుపు ఖాయమని బీఆర్ఎస్ మండల నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం మండలంలో మల్లారం గ్రామంలో ఇంటింటా సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పెట్టిన మేనిఫెస్టోను ప్రదర్శించి ప్రజలకు వివరించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పుట్ట మదును భారీ మెజారిటీతో ఓటు వేసి గెలిపించాలని అభ్యర్తించారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గోనే శ్రీనివాస రావు,పిఏసిఎస్ చైర్మన్ చెప్యాల రామారావు, నాయకులు కోట సమ్మయ్య,లింగన్నపేట శివయ్య,బొమ్మకంటి మధు, విజయగిరి రాజు, వేల్పుల రవి కోట చెంద్ర మొగిలి, మేచినేని మల్హర్ రావు, బుక్కా రామచంద్రం, రమేష్,మలేష్ పాలుగొన్నారు.

సంక్షిప్త వార్తలు.....

ధైర్యంగా ఓటెయ్యండి : జిల్లా ఎస్పీ

నవతెలంగాణ - ములుగు

ధైర్యంగా ఓటెయ్యండని ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. మావోయిస్టు ప్రభావితమైన ప్రాంతమైన ములుగు జిల్లా ప్రజలను ఓటు వేయమని ప్రోత్సహించేందుకు ములుగు జిల్లా పోలిస్, సీఆర్పీఎఫ్ భద్రతా బలగాలు సంయుక్తంగా జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఓఎస్డీ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో బుధవారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ... మావోయిస్టులు, ఇతర అసాంఘిక శక్తులు ప్రజలను పోలింగ్ ప్రక్రియలో పాల్గొనకుండా పౌరులను నిరుత్సాహపరచే అవకాశం ఉన్నదని అన్నారు. ఎన్నికల సమయంలో తిరుగుబాటు కార్యకలాపాలు పెరగకుండా, ప్రజల్లో విశ్వాసం నింపేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించుటకు రంగం సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి సదానందం, సీఆర్పీఎఫ్ కమాండంట్ రూడీ వారిఘీసే, డీఎస్పీ ములుగు రవీందర్, ములుగు సీఐ ములుగు రంజిత్‌కుమార్, టాస్క్ ఫోర్స్ సీఐ దయాకర్, పస్రా సీఐ శంకర్, ఆర్ఐ అడ్మిన్ సతీష్, ఆర్ఐ ఆపరేషన్స్ సంతోష్, వెంకటాపూర్ ఎస్ఐ రాజు, పస్రా ఎస్ఐ షేక్ మస్తాన్, ఎస్ఐ తాజుద్దీన్ ఇతర పోలిస్, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌లను అదనపు కలెక్టర్ సందర్శన

నవతెలంగాణ -తాడ్వాయి

మండల కేంద్రంలోని 20 పోలింగ్ బూత్లను బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ బూత్‌లలోని సౌకర్యాలను పరిశీలించి వచ్చే ఎన్నికల నాటికి పోలింగ్ బూత్‌లలో ఓటర్లకు, వికలాంగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసీల్ధార్ తోట రవీందర్, ఎంపీఓ శ్రీధర్ రావు, ఎంఆర్ఐ సాంబయ్య ఉన్నారు.

చెక్‌పోస్ట్‌ల వద్ద తనిఖీలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం అంతరాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద బుధవారం భూపాలపల్లి జయశంకర్ జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తనిఖీలు చేపట్టారు. వచ్చిపోయే వాహనాలను తనఖీ చేశారు. అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా మహారాష్ట్ర నుండి డబ్బులు, ఇతర అసాంఘిక శక్తుల ప్రభావం ఉంటుందనే అనుమానంతో తనిఖీలు చేపట్టామని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, కాళేశ్వరం ఎస్సై లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్ళపల్లి : మండలకేంద్రం శివారులోని పెద్దవాగు వద్ద ఏర్పాటు చేసిన ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టును బుధవారం డీఎస్పీ రాములు తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎన్నికల నియమాలను విధిగా పాటించాలన్నారు. ఇతర ప్రాంతాలకు ప్రయాణం చేసేవారు నగదు 50 వేల కంటే ఎక్కువగా తీసుకు వెళ్ళరాదన్నారు. వాహనదారులు తమ వెంట సంబంధిత పత్రాలను ఉంచుకోవాలని అన్నారు. ఎన్నికల నియమాలను అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చెక్ పోస్ట్ వద్ద నిరంతరం నిఘా పెట్టాలని పోలిస్ సిబ్బందిని ఆదేశించారు. చిట్యాల సీఐ వేణుచందర్, ఎస్సై శ్రీధర్, పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.

కాటారంలో రెండు ఇండ్లల్లో చోరీ...

నవతెలంగాణ- కాటారం

ఇంట్లో ఎవరూ లేని సమయంలో దోపిడీ దొంగలు ఏకంగా రెండు ఇండ్లలో తాళాలు పగలగొట్టి సొత్తు అపహరించారు. మండల కేంద్రంలోని ఆదర్శ నగర్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయులు వేణుగోపాల్, అంగన్వాడీ టీచర్ శ్రీలత ఊరికి వెళ్లారు. అదే అదునుగా భావించిన దొంగలు మంగళవారం అర్ధరాత్రి రెండు ఇళ్లకు తాళాలు పగలగొట్టి దోపిడీకి పాల్పడ్డారు. ఈ సంఘటనలో సుమారు 10 తులాల చోరీకి గురైనట్లు ఎస్సై అభినవ్ వెల్లడించారు. భూపాలపల్లి క్లూస్ టీం బృందం గ్రామానికి చేరుకొని ఇండ్లలోకి వెళ్లి వేలిముద్రలు సేకరించారు. సొత్తు ఎంత చోరీ అయిందని వివరాలు తెలియాల్సి ఉందని ఎస్ఐ అభినవ్ పేర్కొన్నారు.

పోలింగ్ నిర్వహణకు కార్యాచరణ రూపొందించాలి

- జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ పకడ్బందీగా జరిగేందుకు కార్యాచరణ రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సెక్టోరల్ అధికారులు మాస్టర్ ట్రైనర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈవీఎం యంత్రాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, మాక్ పోల్ నిర్వహణ, ఈవీఎం యంత్రాల పని తీరు, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ , వీవీ ప్యాట్ల కనెక్షన్లు, మరమ్మత్తు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. అభ్యర్థులు నామినేషన్ దరఖాస్తు సమర్పించే సమయంలో అవసరమైన అన్ని రకాల డాక్యుమెంట్లు ఉన్నాయో లేవో పరిశీలించి రసీదు అందించాలని సూచించారు. ఎన్నిక జరిగిన తర్వాత నామినేషన్‌లోనే కొన్ని సాంకేతిక అంశాలను చూపుతూ ఎన్నికల చెల్లదంటూ సుప్రీంకోర్టు తీర్పులు ఇస్తున్నాయని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఎటువంటి రాజకీయ ప్రచారాలు నిర్వహించడానికి వీలులేదని అన్నారు. 200 మీటర్ల పరిధి దాటిన తర్వాత రాజకీయ పార్టీలు 2 కుర్చీలు, టేబుల్ వేసుకోవచ్చని, అక్కడ ఉండే ప్రతినిధులకు అయ్యే భోజన ఖర్చు సైతం అభ్యర్థి ఎన్నికల ఖాతాలో జమ చేస్తామని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ఎవరు సెల్ ఫోన్ వాడడానికి వీలులేదని, ప్రిసైడింగ్ అధికారి మైక్రో అబ్జర్వర్లకు మాత్రమే సెల్‌ఫోన్లు వాడొచ్చని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటరు సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, పోలింగ్ కు ముందస్తుగా ప్రతి ఓటర్‌కు ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, రెవెన్యూ డివిజన్ అధికారి రమాదేవి, నోడల్ అధికారులు, తాసిల్దార్లు, సెక్టోరల్ అధికారులు, ఎంపీడీవోలు, మాస్టర్ ట్రైనర్స్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలో ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది రాజకీయాలు వేడెక్కుతున్నాయి. దీనిలో భాగంగా మండలంలోని పస్రాలో బుధవారం నేతాజీనగర్, గాంధీనగర్, పస్రా, నాగారం గ్రామాల నుండి పలు యువజన సంఘాల సభ్యులు, నాయకులు, ప్రజలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు బద్దం లింగారెడ్డి పీఏసీఎస్ చైర్మెన్ పన్నాల ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సీతక్క గ్రామంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి వైఎస్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం నూతన కార్యకర్తలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేగా అధికార పార్టీపై పోరాటం చేస్తూనే ఉన్నానని, నిత్యం ప్రజా కష్టాల్లో ప్రజలకు అండగా నిలబడుతున్నానని అన్నారు. అధికార పార్టీలో ఉండి అత్యున్నత పదవులు పొందిన వారు ప్రజల కష్టాలను పట్టించుకోలేదని అన్నారు. ఇప్పుడు ఎన్నికల సమయం రాగానే ఓట్ల కోసం మోసం చెయ్యడానికి వస్తున్నారని అన్నారు. 1200 మంది విద్యార్థుల ఆత్మ బలిదానం వల్ల వచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబం గద్దెనెక్కి రాష్ట్రాన్ని దోచుకుతింటోందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా కేస్ఆర్ మోసం చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఎన్నో సంక్షేమ పథకాలు పేదలకు చేరువయ్యాయని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నుండి భారీగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని పార్టీ పోరాటాలలో భాగం అయినందుకు ధన్యవాదాలు తెలిపారు. వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, మండల, జిల్లా, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీదే విజయం : ఎమ్మెల్యే సీతక్క

మంగపేట :

ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్య శ్రీ వంటి ప్రజాపయోగమైన సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడమే గాక ప్రజలకు చేరవేసిన కాంగ్రెస్ పార్టీనే విజయం వరించనున్నదని ములుగు ఎమ్మెల్యే, ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సీతక్క అన్నారు. బుధవారం మండలానికి వచ్చిన సీతక్క కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు సీనియర్ నాయకులు చింతా పరమాత్మ పున్నారావుల మాతమూర్తి దశదిన కర్మకు హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మల్లూరుకు వెళ్లిన సీతక్క సమక్షంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు బట్ట రామారావు ఆధ్వర్యంలో పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దేశంలో ప్రజలకు సేవ చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని అన్నారు. ప్రజల ఆదరణ చూస్తుంటే రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ , రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, మండల సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



అపూర్వ సమ్మేళనం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు భూపాలపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 2005-06 బ్యాచ్ విద్యార్థులు17 ఏండ్ల తర్వాత వారు చదువుకున్న పాఠశాలలో కలుసుకుని ఆనందంగా గడిపారు. నాటి ఉపాధ్యాయులను సాదరంగా ఆహ్వానించి సత్కరించారు. అనంతరం మృతి చెందిన స్నేహితులకు నివాళులు అర్పించారు. పూర్వపు ప్రధనోఉపాధ్యాయులు మందల రవీందర్‌రెడ్డితోపాటు ఉపాధ్యాయులు మధుసూదన్‌రెడ్డి, సంతోష్ రెడ్డి, కృష్ణమూర్తి, నాగేశ్వర్ రావు, ఉపాధ్యాయురాలు మాధురి, విజయ, తిరుమల సుధాకర్, సంతోష్, రవీందర్, నరేందర్ షర్మ అబ్దుల్ రహీమ్, డీఈఓ ఆఫీస్ స్టాఫ్ ఏడీ రాజేందర్, సెక్టరల్ ఆఫీసర్ లక్ష్మణ్, కిషన్‌రావు, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

శిఖం భూముల్లో గుడిసెల తొలగింపు

నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రంలోని ఈదుల కుంట చెరువు శిఖం భూముల్లో అక్రమంగా వేసిన గుడిసెలను బుధవారం తహశీల్ధార్ బైరి వీరస్వామి నేతత్వంలో రెవిన్యూ అధికారులు తొలగించారు. బస్టాండ్ నిర్మాణంకోసం కేటాయించిన స్థలం వెనుక భాగంలో ఎంపిడిఓ కార్యాలయాన్ని ఆనుకుని ఉన్న సర్వే నెంబర్ 20 కాల్సలో గల ఈదులకుంట శిఖం భూముల్లో కొమటిపల్లి, మరియు మండల కేంద్రానికి చెందిన కొందరు వ్యక్తులు అక్రమంగా వేసిన గుడిసెలను వారు తొలగించారు. ఈ సంధర్భంగా తహసీల్ధార్ వీరస్వామి మాట్లాడుతూ చట్ట విరుద్ధంగా ఎవరు గుడిసెలు వేసినా శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐ.కుమారస్వామి, జూనియర్ ఆసిస్టెంట్ గుండెబోయిన నందకిశోర్ పాల్గొన్నారు.

ఘనంగా మాదరి వంశీ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ -ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో మాదరి వంశీ పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శానికొమ్ము రమేష్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు చెన్న విజయ్, సీనియర్ నాయకులు దూడబోయిన శ్రీనివాస్, ఉయ్యాల భద్రయ్య, చంద్రమౌళి అన్న యూత్ విభాగం మాజీ అధ్యక్షులు యశ్వంత్ రాథోడ్, శరత్, దూడబోయిన మహేందర్, ఎండీ అజ్జార్, అక్రమ్, దేవర రాజు , ఆరెపల్లి కిషన్, బొమ్మినేని సురేష్ రెడ్డి, కావాంపల్లి రాజు తదితర పాల్గొన్నారు.

నవతెలంగాణ 9
జయశంకర్ ములుగు - భూపాలపల్లి
గురువారం | అక్టోబర్ 26, 2023 | www.navatelangana.com

నాడు పర్యాటక ప్రాంతం నేడు నిషేధిత ప్రాంతం



నవతెలంగాణ-మహాదేవపూర్


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి పూర్తిచేసిన కాళేశ్వరం ప్రాజెక్ట్.. నాడు ప్రపంచ స్థాయి గుర్తింపు పొంది పర్యాటక ప్రాంతంగా వెలుగొందింది. నాడు పర్యాటక రంగంగా వెలుగొందిన కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని అన్నారం మేడిగడ్డ బ్యారేజీలతోపాటు కన్నెపల్లి పంప్ హౌస్ నిరంతరం యాత్రికులతో సందడి నెలకొని పర్యాటకు కనువిందు చేసింది. ఇంతటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టు గత వర్షాకాలంలో కన్నెపల్లి పంపు హౌజ్ నీట మునిగింది. నేడు మేడిగడ్డ ప్రాజెక్ట్ కుంగడంతో పర్యాటక ప్రాంతం కాస్త పోలిస్‌ల పర్యవేక్షణ తో నిషేధిత ప్రాంతంగా మార్చారు. పర్యాటకులకు, ప్రజల సందర్శనకు అనుమతి ఇవ్వకపోవడం సరికాదని ప్రజలు, పలువురుం అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ ఎవరో ?

మళ్ళీ రచ్చకెక్కిన పీఏసీఎస్
ఆందోళనలో సొసైటీ సభ్యులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

గత నాలుగు సంవత్సరాలుగా తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము అవినీతి, అక్రమాల ఆరోపణలలో కొట్టుమిట్టులాడుతొంది. 2017-18లో రైతుల, ఖాతాదారుల సొమ్ము దుర్వినియోగానికి గురైనట్లుగా ఆరోపణలు రావడంతో అప్పటి అధికారులు విచారణ చేపట్టి సొమ్మును రికవరీ చేశారు. 2019 కొత్త పాలకవర్గం బాధ్యతలు చేపట్టిన రెండు సంవత్సరాల్లో రైతులు ధాన్యం విక్రయించిన,ఎరువుల సొమ్మును భారీగా చైర్మన్, సిబ్బంది అవినీతికి పాల్పడినట్లుగా ఆరోపణలు రావడంతో అప్పటి సీఈఓ, ఆపరేటర్, చైర్మన్ సస్పెండ్ అయ్యారు. 51వ విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో వైస్ చైర్మన్‌కు ఇంచార్జి చైర్మన్‌గా అధికారులు బాధ్యతలు అప్పగించారు. మాజీ చైర్మన్ ఈ నెల 16న హైకోర్టు ఆర్డర్ వచ్చిందంటూ చైర్మన్ కుర్చీలో కూర్చున్నాడు. లేదు ఆర్డర్ వస్తే అధికారులకు,పాలక వర్గానికి తెలియదా ? అంతా వట్టిదే అంటూ ప్రస్తుత చైర్మన్ ఆరోపణలు చేస్తూ బుధవారం పీఏసీఎస్ కార్యాలయంలో రచ్చరచ్చయింది. ఈ విషయంపై అధికారులు ఏమి చేయాలో తెలియక సతమతమవుతున్నారు. చైర్మన్ నేనే..?, లేదు నేనే...అంటూ ఇరువురు పొట్లాడటంతో సొసైటీలో దాదాపు 3వేల మంది



సభ్యులు, డైరెక్టర్లు ఆందోళన చెందుతున్నారు. చైర్మన్ కుర్చీ కోసం కొట్లాడే ఆ ఇద్దరు నాయకులు అధికారపార్టీ బిఆర్ఎస్ కు చెందిన వారే కావడం మరో విశేషం.?.

నేనే చైర్మన్ అంటున్న రామారావు

మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము మళ్ళీ రచ్చకెక్కింది. ఐదారు సంవత్సరాలుగా వివాదంలో కొనసాగడం ఈ సొసైటీకి పరిపాటిగా మారింది. తాడిచెర్ల పీఏసీఎస్ సొసైటీకి ఫిబ్రవరి 2019లో ఎన్నికలు జరిగాయి..5-3-2019న చేప్యాల రామారావు చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా మల్కా ప్రకాష్‌రావు తోపాటు 13 మంది డైరెక్టర్లు పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. సరిగ్గా రెండు సంవత్సరాల తరువాత అవినీతి ఆరోపణలపై చైర్మన్ రామారావును భూపాలపల్లి జిల్లా డీసీఓ కార్యాలయం అధికారులు 20-20-2022న సస్పెన్షన్ చేశారు. తరువాత వైస్ చైర్మన్ గా ఉన్న ప్రకాష్ రావు ను అధికారులు 18-11-2022న ఇన్‌చార్జి చైర్మన్ గా బాధ్యతలు అప్పగించారు. అప్పటి నుంచి ప్రకాష్ రావు చైర్మన్‌గా కొనసాగుతున్నారు. మాజీ చైర్మన్ కొద్దీ నెలల క్రితం కోర్టుకు ఆశ్రయించిన నేపథ్యంలో ఈ నెల 16న హైకోర్టు స్తే ఆర్డర్ ఇచ్చినట్లుగా తెలిపారు. తిరిగి రామారావు చైర్మన్‌గా బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు తాను ఎలాంటి తప్పులు,అక్రమాలు చేయలేదని కొందరు కావాలనే ఇలా చేసినట్లుగా ఆరోపించారు.ఈ నెల 16న హైకోర్టులో స్టే ఆర్డర్ వచ్చినట్లుగా మండల సిఈఓ, భూపాలపల్లి డిసిఓ అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. బుధవారం తాను కోర్టు ఆర్డర్ ప్రకారం చైర్మన్ గా బాధ్యతలు చేపట్టినట్లుగా వివరించారు.

ఎలాంటి ఆర్డర్స్ రాలేదు : భూపాలపల్లి డీసీఓ

తాడిచెర్ల పిఏసిఎస్ కార్యాలయానికి సంబంధించిన, మాజీ చైర్మన్ రామారావు కు సంబంధించిన తమకు కోర్టు నుంచి కానీ, తమ శాఖ నుంచి కానీ, ఎలాంటి ఆదేశాలు, ఉత్తర్వులు రాలేదని భూపాలపల్లి డిసిఓ మరియు తాడిచెర్ల పిఏసిఎస్ సిఈఓ లు నవ తెలంగాణ తో చెప్పారు. సమాచారం లేకుండా చైర్మన్ కుర్చీలో కూర్చోవడం సరికాదన్నారు.

దొరననే ఆహకారంతోనే : ఇన్‌చార్జి చైర్మన్

దొరననే అహంకారంతోనే మాజీ పీఏసీఎస్ చైర్మన్ చెప్యాల రామారావు రాజ్యాంగ మరియు చట్ట బద్దంగా కాకుండా, భూపాలపల్లి డిసిఓ, తాడిచెర్ల పిఏసిఎస్ సిఈఓ ఆదేశాలు, సమాచారం లేకుండానే దౌర్జన్యంగా ఒక పనికి రాని లెటర్ చూపిస్తూ చైర్మన్ కుర్చీలో కూర్చోవడం సిగ్గు చేటని ప్రస్తుత పీఏసీఎస్ ఇన్‌చార్జి చైర్మన్ మల్కా ప్రకాష్‌రావు ఆరోపించారు. బుధవారం పిఏసిఎస్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు అక్రమ అవినీతి ఆరోపణలో సస్పెన్షన్ అయిన రామారావు కోర్టు స్టే అంటూ పనికిరాని లెటర్ చూపిస్తూ హల్చల్ చేయడం సరికాదన్నారు.ఒకవేళ కోర్టు స్టే అయితే సంబంధించిన అధికారులకు రాదని ప్రశ్నించారు. సొసైటీకి సంబంధించిన ఉన్నతాధికారులు ఆదేశాలు లేకుండా దర్జాగా చైర్మన్ కుర్చీలో ఎలా కూర్చుంటాడో



చెప్పాలన్నారు.ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా, దౌర్జన్యం చేస్తున్న అతనిపై పోలీసులకు,సంబంధించిన అధికారులకు ఫిర్యాదు చెస్తానన్నారు.గతంలో ఇలాగే అవినీతి, అక్రమాలు చేయంతోనే అధికారులు సస్పెన్షన్ చేసినట్లుగా తెలిపారు. అనుమతులు లేనిది కార్యాలయంలో లోకి ఎవరిని రానీవొద్దని సిబ్బందిని ఆదేశించారు. చట్టాలకు విరుద్ధంగా వెళ్ళితే తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు.



నేరాల నియంత్రణ కోసమే కార్డన్ సెర్చ్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నేరాల నియంత్రణ, ప్రజల్లో భద్రత పరంగా భరోసా నింపేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. బుధవారం రాత్రి జిల్లా కేంద్రంలోని బాంబులగడ్డలో ఎస్పి ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ... పట్టణంలో ప్రజలు రాబోయే ఎన్నికల్లో నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకుకావాలన్నారు. యువత గంజాయి మద్యం గుట్కా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు, అధిక వేగంగా మరియు మద్యం తాగి వాహనాలు నడపవద్దని, రోడ్డు ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికితే జరిమానాలతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందన్నారు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ఒకవేళ ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. కాలనీలోకి అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మహిళలు తమపై వేధింపులు గురైతే నిర్భయంగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయవచ్చు అని పేర్కొన్నారు. వాహనాలు నడిపేవారు అన్ని ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలన్నారు సరైన పత్రాలు లేని 61 ద్విచక్ర వాహనాలు పోలీసులు సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి ఏ రాములు, సీఐ రామ్ నర్సింహరెడ్డి,చిట్యాల సిఐ వేణుచందర్, భూపాలపల్లి సబ్ డివిజన్ పరిధిలోని ఎస్సైలు పాల్గొన్నారు.

సమయ పాలన పాటించని వైద్య సిబ్బంది

నిరీక్షణలో రోగులు



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో వైద్యాధికారితోపాటు సిబ్బంది సమయ పాలన పాటించకపోవడంతో మండలంలోని ఆయా గ్రామాల నుంచి వైద్యం కోసం వచ్చే రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. బుధవారం రోగులు వైద్యం కోసం ఉదయం 9 గంటలకు వచ్చి మధ్యాహ్నం 12 గంటల వరకు నిరీక్షణ చేశారు.అయిన వైద్యం చేసే వారు లేక వెనుదిరిగి పోయారు. ఇలా వారంలో ఒకటి రేండు రోజులు మాత్రమే విధులకు హాజరై వైద్యాధికారితోపాటు సిబ్బంది డుమ్మా కొట్టడం పరిపాటిగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. పల్లెల్లో అసలే విష జ్వరాలు ప్రబలడంతో కొందరు ప్రయివేటు ఆసుపత్రులను, మరికొందరు తాడిచెర్ల ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి పరుగులు తీస్తున్నారు.ఆరోగ్య కేంద్రములో వైద్య సేవలందించాల్సిన వైద్యాధి కారి, ల్యాబ్ టెక్నీషియన్, సిబ్బంది సమయ పాలన పాటించకుండా అందు బాటులో ఉండటం లేదని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇందుకు నిదర్శ నమే బుధవారం మధ్యాహ్నం 12 గంటలు దాటిన వైద్యాధికారి,ల్యాబ్ టెక్నీషి యన్ రాకపోవడమే. రోగులు అక్కడ ఉన్న సిబ్బందిని తమను పరీక్షించి మందులు ఇవ్వాలని అడుగగా వైద్యాధికారి రాలేదని,చిటి రాస్తేనే మందులు ఇస్తామని సిబ్బంది చెప్పినట్లుగా రోగులు వాపోయారు. ఆరోగ్య కేంద్రములో 24 గంటలు వైద్యాధికారి, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ లందించాలని, లేదంటే శాఖపరమైన చర్యలు తప్పవని ఇటీవల భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేస్ మిశ్రా,జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ ఆదేశాలు జారీ చేసినప్పటికి, ఆదేశాలు బేఖాతర్ చేయడం గమనార్హం.

బీజేపీ మేనిఫెస్టో లో పెట్టాలి

నవతెలంగాణ -కాటారం

రాష్ట్రంలోని కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా నష్టపోతున్న ప్రజా సమస్యలను బీజేపీ మేనిఫెస్టోలో పెట్టాలనిబిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు తెలంగాణ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ పెద్దపల్లి మాజీ పార్లమెంటు సభ్యులు వివేక్ వెంకట స్వామికి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. మంథని నియోజకవర్గంలోని లక్ష ఎకరాలకు సాగునీరు అందించాలంటే చిన్న కాళేశ్వర ఎత్తిపోతల పథకం, దామరకుంట లిఫ్ట్ ఇరిగేషన్, వల్లెంకుంట, కుదురుపల్లి నాగ పల్లి, కుంట్లం,పలిమెల పోతారం ఎత్తిపోత పథకాలను పూర్తి చేసేందుకు రూపకల్పన చేయాలని పేర్కొన్నారు.మేడిగడ్డ,అన్నారం,సుందిళ్ల ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ద్వారా ముంపుకు గురవుతున్న భూములకు నష్టపరిహారం అందించాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాలభేరి రాష్ట్ర అధ్యక్షులు పీక కిరణ్ ప్రజాసంఘాల నాయకుడు అక్కల బాబు యాదవ్ సీనియర్ జర్నలిస్ట్ గోగురామస్వామి గజ్జల రాజు గుంటి రాములు పాల్గొన్నారు

మేడిగడ్డ ప్రాజెక్ట్ నాణ్యతపై సీబీఐతో విచారణ జరపాలి

బీఎస్పీ మంథని నియోజకవర్గ నాయకులు అట్టెమ్ రమేష్

నవతెలంగాణ-మహాదేవపూర్

మేడిగడ్డ ప్రాజెక్ట్ నాణ్యతపై సీబీఐతో విచారణ జరపాలని బీఎస్పీ మంథని నియోజకవర్గ నాయకులు అట్టెమ్ రమేష్ అన్నారు. మంథని నియోజకవర్గ అధ్యక్షుడు రామీళ్ల రాకేష్ ఆధ్వర్యంలో బుధవారం మేడిగడ్డ ప్రాజెక్ట్ సందర్శనకు వెళ్లిన బీఎస్పీ నాయకులను మహా దేవపూర్ మండలం బొమ్మపూర్ వెంకటేశ్వర దేవాలయం వద్ద పోలీసులు అడ్డుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్ట్ కట్టక ముందే ఇంజినీర్లు చెప్పినా వినకుండా కమిషన్‌ల కోసం ఆగమేగాల మీద ప్రాజెక్ట్ కట్టారన్నారు. ఇప్పుడు అది కూలిపోయే పరిస్తితి నెలకొందన్నారు. దీనిపై సమగ్ర విచారణ



జరిపి బాధ్యుల పై తగిన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ప్రజల మోసం చేసే ప్రభుత్వాలను చిత్తు చిత్తుగా ఓడించి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజలకోసం పని చేస్తున్న బీఎస్పీని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. జిల్లా కోశాధికారి కందుగుల రాజన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తుందని అన్నారు. బీఎస్పీ ఆధ్వర్యంలో మేడిగడ్డ సందర్శనకు వెళ్ళే తమను ఆపడం పూర్తిగా రాజ్యాంగ హక్కులను కాళా రాయడమేనని అన్నారు. ప్రాజెక్ట్ కూలిపోతుంది అంటే ప్రజల్ని చూడకుండా అడ్డుకోవడం రాజ్యాంగాన్ని అడ్డుకోవడమే అని అన్నారు. ఇప్పుడు వున్న సెక్యూరిటీ.. ప్రాజెక్ట్‌ని కాపాడడంలో ఎందుకు లేదని, ప్రాజెక్ట్‌ను కాపాడడంలో హెూమ్ శాఖ పూర్తిగా విఫలం అయ్యిందని ఆరోపించారు. దీనికి బాధ్యత వహిస్తూ హెూమ్ శాఖ మంత్రి రాజీనామా చేయాలని అన్నారు. నాణ్యత లోపంతో కట్టిన కాంట్రాక్టర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజక జిల్లా కన్వీనర్ ఎండీ అమీన్, మండల అధ్యక్షుడు ఎండి అహమద్ మెట్టు పురుషోత్తం, భిక్షపతి, పోషం తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ పై క్రిమినల్ కేసులు పెట్టాలి

బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇన్‌చార్జి పశులాది ముఖేష్

నవతెలంగాణ-గోవిందరావుపేట

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలకు పాల్పడి కోట్ల రూపాయలు అవినీతి పై ముఖ్యమంత్రి కేసీఆర్‌పై క్రిమినల్ కేసులు పెట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ ములుగు జిల్లా ఇన్‌చార్జి పశులాది ముఖేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు కోకిల అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో ములుగు జిల్లా ఇన్చార్జి పసలాది ముఖేష్ పాల్గొని మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ లక్షల కోట్ల స్కాం జరిగిన విషయం తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవినీతి పాలనలో కూరుకుపోయిందని ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తూ లక్షల కోట్ల రూపాయలు ప్రాజెక్టులకు పేరుతో కమిషన్లతో తమ జేబులు నింపుకున్నారని అన్నారు. కాళేశ్వరం ఫలాలు ప్రజలకు అందకుండానే నేడు మేడిగడ్డ ప్రాజెక్టు కూలిపోతోందని తెలిపారు. పారదర్శక లేని ప్రభుత్వం ప్రాజెక్టులను నిర్మిస్తూ నాణ్యత లోపాలను గాలికి వదిలేసి కమిషన్లు మాత్రమే దండుకుంటున్నారని తెలిపారు. ఇదే విషయమై తమ పార్టీ పలుమార్లు ప్రాజెక్టుపై విచారణ జరిపించి బాధ్యులైన అధికారులను ఇంజనీర్లలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినప్పటికీ స్పందించ లేదని తెలిపారు. తక్షణమే రాష్ట్రప్రభుత్వం ప్రాజెక్టుకు సంబంధించిన ఇంజనీర్లపై సిట్టింగ్ జడ్జి ద్వారా విచారణ జరిపించాలని, నాణ్యత పాటించని ఇంజనీర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గ మండల కేంద్రాలలో మేడిగడ్డ ప్రాజెక్ట్ అవినీతిపై పత్రికల సమావేశం ఏర్పాటు చేస్తున్నామని దీని ద్వారా ప్రజలకు మరింత అవినీతి ప్రభుత్వం గురించి తెలియజేస్తామని తెలిపారు. కాలేశ్వరం ప్రాజెక్టుపై రాబోవు రోజుల్లో బీఎస్పీ పార్టీ పోరాటం చేస్తుందని కుటుంబ పాలనలో నడుస్తున్న తెలంగాణ లోని బీఆర్ఎస్ పార్టీల ను అడ్డుకొని అవినీతి పాలన చేస్తున్న వారిని అరెస్టు చేసి జైల్లో పెట్టేదాకా తమ పోరాటం ఆగదని అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఇంచార్జ్ సంగి సందీప్, ములుగు అసెంబ్లీ కోశాధికారి డొంక చిన్ని, బీవీఎఫ్ మండల కన్వీనర్ గడ్డం ప్రవీణ్, మండల నాయకులు ఉల్లోజు రాజు, గోవిందరావుపేట సెక్టార్ అధ్యక్షులు సంఘీ శివ, ఇల్లెందుల రాజశేఖర్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

గెలుపు కోసం ఓటర్లకు గాలం ?

అసంతప్తులకు బుజ్జగింపులు
పావులు కదుపుతున్న పార్టీలు

నవతెలంగాణలి-మల్హార్‌రావు

మంథని నియోజకవర్గంలో రోజురోజుకూ రాజకీయ వాతావరణం వేదిక్కుతొంది.అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో అభ్యర్థుల జాబితా ఒక్కొక్కటిగా విడుదల అవుతుండటమే ఇందుకు కారణమైంది. ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించారు. బిజెపి అభ్యర్థిని మొదటి జాబితాలో ప్రకటించలేదు. ప్రకటించిన అభ్యర్థులు కాంగ్రెస్, బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతున్నాయి.తమ పార్టీకి సంబంధించిన నాయకులు,కార్యకర్తలు చేజారిపోకుండా ఒకవైపు చూసుకుంటూనే మరోవైపు ప్రత్యర్థి పార్టీలు నాయకుల, కార్యకర్తలను తమవైపు తిప్పుకొనేందుకు గాలం వేస్తున్నారు. ఏ పార్టీలకు చెందని తటాస్తులను ఆకర్షించే పనిలో నాయకులు పడ్డారు.నేరుగా ఫోన్లలో సంప్రదింపులు చేస్తూ తమకు మద్దతు తెలుపాలని కోరుతున్నట్లుగా తెలుస్తోంది.

బేరసారాలు...

ఎన్నికల్లో కుల సంఘాల పాత్ర కీలకంగా మారిన నేపథ్యంలో అధికార,విపక్ష పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులను ప్రసన్నం చేసుకునే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. వారిని ఎలాగోలా బుట్టలో వేసుకోవాలని



చూస్తున్నారు.అవసరమైతే ఆయా నాయకులతో బేరసారాలకు దిగుతున్నట్లు రాజకీయ నిపుణులు చెబుతున్నారు.ఎలాగైనా గెలిసి తిరాలన్న పట్టుదలతో ఉన్న అధికార,విపక్ష పార్టీల నేతలు వివిధ సంఘాల నాయకులతో బేరసారాలు జరుగుతున్నట్లు పెద్దయెత్తున ప్రచారం జరుగుతోంది. తాము విజయం సాధించిన తరువాత పనులు, పదవులు కట్టబెడతామని హామీలు సైతం ఇస్తున్నట్లు సమాచారం.

ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు..

విపక్ష, అధికార పార్టీలు అనే తేడా లేకుండా ఎన్నికల బరిలో నిలిచే పార్టీలన్నీ ఓటర్లను మచ్చిక చేసుకునే ప్రయత్నాల్లో తలమునకలవుతున్నాయి. అధికార,విపక్ష పార్టీలు సమ్మేళనాలు,సమావేశాలు జరుగుతున్నాయి. బూత్ స్థాయి నుంచి ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు.ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు వలసలను ప్రోత్సహించడంతో ద్వితీయ నాయకులు పెద్దయెత్తున గ్రామాల్లో చేరికలు నిర్వహించేందుకు ఎత్తుకు, ఎత్తులు వేస్తున్నారు. మండలాలు, గ్రామాల్లో కీలక నాయకులకు గాలం వేస్తూ..మాట వినని పక్షంలో సామ, దన,భేద,దండోపాయాలను ప్రయోగించేందుకు వెనకాడడం లేదు. ప్రత్యర్థి పోటీల్లోని కీలక నాయకులకు ఆర్థిక ప్యాకేజీలు ఇచ్చి వారిని తమవైపు తిప్పుకొనేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లుగా తెలుస్తోంది.

ద్వితీయ శ్రేణి నాయకులకు బాధ్యతలు.

అధికార, విపక్ష పార్టీల్లో అసంతప్తిగా ఉన్న ద్వితీయ శ్రేణి నాయకులను బిజ్జగించి మరి గెలుపు బాధ్యతలను వారి భుజస్కంధాలపై మోపుతున్నారు.ఇలా చేయడం ద్వారా బాధ్యతతో ఉంటారని ఆయా పార్టీల అభ్యర్థులు యోచిస్తున్నారు. విజయం సాధించిన వెంటనే వారికి పదవులు కట్టబెడతామని తాయిలాలు ప్రకటిస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సర్పంచ్ లు,ఎంపిటిసిలు,జెడ్పిటిసిలు, ఎంపిపిల మద్దతు కూడగట్టడానికి ప్రయత్నిస్తున్నారు.గత ఎన్నికల్లో ప్రధానంగా కాంగ్రెస్,బిఆర్ఎస్ మధ్యనే పోటీ జరిగింది. ఈ సారి ఎన్నికల్లో బీజేపీ,బిఎస్పీ తో పాటు ఇతర పార్టీలు కూడా బరిలో దిగుతున్న నేపథ్యంలో ఓట్లు చిలిపోయే ప్రమాదం ఉంది. ప్రమాదం జరగకూడదని అన్ని పార్టీల నాయకులు సమాలోచనలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది.తమకే ప్రయోజనం కలగాలనే రీతిలో పావులు కదుపుతున్నార్ను

సంక్షిప్త వార్తలు.....

డైరెక్టర్(పా) బలరాంను పరామర్శించిన అప్పం కిషన్

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

సింగరేణి డైరెక్టర్ (పా) ఎన్. బలరాం తండ్రి న్యూనావత్ హున్యా నాయక్ ఈనెల 15న మరణించగా బుధవారం దశదినకర్మ సందర్భంగా వైయస్‌ఆర్టిపి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ ఆయనను పరామర్శించారు. మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల తిరుమలగిరి గ్రామంలో దశదిన కార్యక్రమానికి హాజరైన కిషన్ హున్యా నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం బలరాం కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కిషన్ తో పాటు జిల్లా వైయస్సార్ టిపి నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సీతక్క పరామర్శ

నవతెలంగాణ - ములుగు

ములుగు మండలంలోని కాశిందేవిపేట గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ ఐలయ్య తండ్రి మెడుదల చిన్న మల్లయ్య మరణించగా ఆయన పార్థివ దేహానికి బుదవారం ఎమ్మెల్యే సీతక్క పూలమాల వేసి నివాళులర్పించారు.ఇదే గ్రామానికి చెందిన జన్నే కొమురమ్మ ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే సీతక్క పరామర్శించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లామండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు, చిన్నపిల్లలకు టీకాలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలం అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని సూరారం పల్లె దవాఖానాలో రొటీన్ ఇమ్యూనైజేషన్‌లో భాగంగా బుధవారం గర్భిణిలకు, చిన్న పిల్లలకు టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు సిబ్బంది ఎండీ మాశూక్ అలీ (హెల్త్ సూపర్వైజర్), కె సత్య నారాయణ(హెల్త్ అసిస్టెంట్) జి. కనక దుర్గ (ఎ.ఎన్.య) శైలజ. (ఎఎన్‌యం)శ్రీదేవి (ఆశ) పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

మాజీ వైస్ ఎంపీపీ పాయం నర్సింగరావు

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని లింగాల గ్రామానికి చెందిన వంకాయల సమ్మక్క, ఇటీవల అనారోగ్యంతో మతిచెందగా దశదినకర్మకు బుధవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ పాయం నర్సింగరావు గ్రామ కమిటీ అధ్యక్షుని ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి ఆదేశాల మేరకు, మతురాలి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం, నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంకాయల సమ్మక్క కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు చెన్నూరి నర్సయ్య, ఊకే కాంతారావు, జోగా సుధాకర్, పూసం వినోద్, ఊకే నాగరాజు, జన్ను ప్రశాంత్, శ్రీలత, సాంబలక్ష్మి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత..

నవతెలంగాణ-మల్హార్‌రావు

మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన పిట్టల రాహుల్ ఇటీవల కరెంట్ షాక్ తో చనిపోయిన విషయం తెలిసిందే.బాధిత కుటుంబానికి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చైర్మన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు,శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు బుధవారం బాధిత కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ జనగామ స్వరూప బాపు,గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు జంగిడి సమ్మయ్యలు ఓదార్చి,అధైర్య పడవద్దు కాంగ్రెస్ పార్టీ అన్నివిధాలా అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా నిత్యావసర సరుకులు, 50కిలోల సన్న బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ ఉపాధ్యక్షుడు లక్ష్మిరాజు ,బూత్ కమిటీ ప్రధాన కార్యదర్శి అజ్మీరా శివ,నాయకులు అక్కినవేన మాంతయ్య, గుర్రం సారయ్య,పంథాకాని బాపు, తొగరి శంకర్, వేల్పుల బాలయ్య చెన్నవేన పిరయ్య ,యూత్ నాయకులు పాల్గొన్నారు.

జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఉదారత

నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని నిరుపేద ఎస్సీ కులానికి చెందిన రాసేల్లి ఎల్లయ్య రోజు కూలి పనికి వెళుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. అతని భార్య మొండెక్క వికలాంగురాలు. ఇంటి వద్దే కొడుకును చూసుకుంటూ ఉంటుంది వీరికి 6 సంవత్స రాల అబ్బాయి ఉన్నాడు. ఎల్లయ్య కూలి పనికి వెళ్తేనే ఆరోజు వారి ఇంట్లోకీ వంట సామాన్లు వచ్చేవి. లేదంటే ఉపవాసం ఉండేవారు. ఇటీవల ఎల్లయ్య అనారోగ్య పాలై 25/10/2023న చనిపోయాడు. కనీసం వారి భార్య దగ్గర దాన సంస్కారాలకు కూడా డబ్బులు లేని పరిస్థితి నెలకొంది. దీంతో విషయం తెలుసుకొని ఆ ఊరిలోని కొందరు యువత జయశంకర్ ఫౌండేషన్ వారికి ఫోన్ చేసి విషయం చెప్పడంతో స్పందించిన జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు. వారి పెద్ద కొడుకు లాగా దగ్గర ఉండి తన సొంత ఖర్చులతో దాన సంస్కారాలు జరిపించారు. 11వ రోజు దినకర్మ వరకు కూడా ప్రతి ఖర్చు నేనే భరిస్తానని వారికి చెప్పి అలాగే వారి కొడుకును కూడా నేనే చదివిస్తానని వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాతి పోషన్న, డివిజన్ ఇంచార్జ్ బల్ల సంతోష్, యూత్ ఇంచార్జ్ చింతకింది రాజు, నల్ల బుగ నాగరాజ్, చందు, ఆకాష్, రంజిత్,చంటి తది తర సభ్యులు పాల్గొన్నారు



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలి

ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలివుల్లా ఖాద్రి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలివుల్లా ఖాద్రి పిలుపునిచ్చారు బుధవారం జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవనంలో జరిగిన ఏఐవైఎఫ్ ద్వితీయ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చాయని అవన్నీ మర్చిపోయి మరోసారి ఎన్నికలకు వస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు.

ఏఐవైఎఫ్ నూతన జిల్లా కమిటీ ఎన్నిక

నూతన జిల్లా కమిటీ ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఆరబోయిన వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల శ్రీకాంత్ ను ఎన్నుకున్నారు.ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కషి చేస్తామని తెలిపారు.మాపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష,కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, సిపిఐ నాయకులకు కతజ్ఞతలు తెలిపారు.

అడ్వకేట్ అప్పారెడ్డిని ని కలిసినా ఎమ్మెల్యే రెడ్యానాయక్

నవతెలంగాణ-మరిపెడ



మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామానికి చెందిన ప్రముఖ అడ్వకేట్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఒంటికొమ్ము అప్పారెడ్డిని బుధవారం తన నివాసంలో ఎమ్మెల్యే శ్రీ డిఎస్ రెడ్యానాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన యోగక్షేమలను తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో తనకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే వెంట మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ శ్రీ గుడిపుడి నవీన్ రావు, అదే గ్రామానికి చెందిన మరో నాయకుడు వంటి కొమ్ము అప్పారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

మైసా తూము మరమ్మత్తులు చేపట్టాలని వినతి

నవతెలంగాణ-గార్ల



మండలంలోని సీతంపేట సమీపంలో ఉన్న గార్ల పెద్ద చెరువుకు ఉన్న మైసా తూము కు మరమ్మతులు చేపట్టి పంట కాలువలకు సాగునీరు అందించాలని ఆయకట్టు రైతులు బుధవారం ఇరిగేషన్ అధికారికి వంశీకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు కురువక పోవడం వలన చెరువులో నీటి సామర్థ్యం తగ్గి సంగళ్ల కాలువ తూము క్రింద ఉన్న 7 వందల ఎకరాల వరి పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మరమ్మత్తలకు గురైన మైసా కాలువ కు తక్షణమే మరమ్మత్తులు చేసి మైసా,సంగళ్ళ తూము ల క్రింద ఉన్న సుమారు 15 వందల ఎకరాల వరి పంట పొలాలకు సాగునీటి ని అందించాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో రైతులు టి.శ్రీనివాస్ గౌడ్, కె.సుధాకర్,వెంకన్న, శ్రీను,మురళీ,చంద్రయ్య, ఉప్పలయ్య,రమణ,యాకూబ్ పాష,యాదగిరి తదితరులు ఉన్నారు.



జిల్లాలో ఎన్నికల కోడ్ ను పక్కాగా అమలు చేయాలి: కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఎన్నికల నియమ నిబంధనలు ఖచ్చితంగా అమలు జరిగేలా ఎన్నికల ప్రత్యేక నోడల్ అధికారులు ప్రతీ అంశాన్ని పరిగణలోకి తీసుకుని ఎన్నికల కోడ్ ఉల్లంఘన పాల్పడకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.శశాంక ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తో జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు పై ఎన్నికల ప్రత్యేక నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఏదైనా సందేహాలు ఉన్నట్లయితే అట్టి విషయాన్ని తమ దష్టికి తీసుకురావాలన్నారు. సీ.విజిల్ ద్వారా వచ్చిన సమస్యలను నిర్దిత సమయంలో పరిష్కారం చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. రాజకీయ పార్టీలు ప్రచారంలో భాగంగా ఎన్నికల నియమావళిని అనుసరిస్తూ అనుమతులతో కూడిన ప్రచార సామాగ్రి, పంపిణీ చేసే కరపత్రాలతో ప్రచారం నిర్వహించాలని అందుకు విరుద్ధంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు వ్యవహరించినట్లైతే అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజకీయ పార్టీల ముఖ్య నేతలు, అభ్యర్థులు, ఎన్నికల ప్రచార సమావేశాలను ఫీల్డ్ లెవల్ సర్వేయలెన్స్ అధికారులు సమావేశానికి సంబంధించిన ఖర్చును అంచనా వేసేందుకు ప్రతీ అంశాన్ని వీడియో తీసి రికార్డు చేసి భద్రపరచాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యాల యాలలో, పోలింగ్ కేంద్రాలలో ఉన్న శిలాఫలకాల పై ప్రజాప్రతినిధులకు సంబంధించిన ఫోటోలు, వివరాలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ అధికారులు ప్రణాళికా బద్దంగా పనిచేసి ఎన్నికల నియమావలిని అనుసరిస్తూ ఎన్నికల కోడ్ పకడ్బందీగా అమలు జరిగేలా చూడాలని అన్నారు.

కాంగ్రెస్ లోకి చేరికలు

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలో మైనార్టీ నాయకులు బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఒక్కసారి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి సలీం పాషా ఆధ్వర్యంలో వివిధ పార్టీ మైనార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మండల అధ్యక్షుడు కురెళ్ళి సతీష్, అధికార ప్రతినిధి మలిశెట్టి శ్యామ్ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు ఎండి జలీల్ పాషా, ఎండి జునేద్ పాష ,ఎస్.కె అస్లం పాషా, సోలేటి సాయి, కాయితోజు రాజ్ కుమార్, వల్లంల హనుమంతు, కోరిశెట్టి సాయికుమార్, కావటి మహేష్ ,బూర శ్రీను, ఎండి ఖలీల్, బానోత్ లక్పతి, సలీం పాషా మాట్లాడుతూ పేదలకు అండగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు, ఆరోగ్యశ్రీ ద్వారా వివిధ ఆపరేషన్లు విద్యార్థులకు ఫ్రీగా రియంబర్స్మెంట్ తదితర పథకాలను అందజేసినట్లు తెలిపారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి కొట్టం మహేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు దేవరపల్లి వెంకన్న, జిల్లా యూత్ కార్యదర్శి కొట్టం చరణ్ రెడ్డి, అయ్యగారి పెల్లి గ్రామపంచాయతీ అధ్యక్షులు మామిడి జనార్ధన్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు సూర్య నాయక్, వల్లముల మురళి, గట్టిగొర్ల వెంకన్న, బోళ్ల సోమయ్య, జనరల్ సెక్రెటరీ కూటికంటి కిరణ్ గౌడ్, జిల్లా అసెంబ్లీ ఇంచార్జ్ కొట్టం రామ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రచార రథాన్ని అడ్డుకున్న యువకులపై కేసు నమోదు

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

బిఆర్ఎస్ ఎన్నికల ప్రచార రతాన్ని అడ్డుకున్న కారణంగా మండలంలోని చీకటియపాలెం గ్రామంలో యువకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జగదీష్ తెలిపారు పాలకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రచార రతాన్ని గ్రామంలోని డోనుక రహీం, శ్రావణ్ అనే యువకులు బుధవారం చీకటియపాలెం గ్రామంలో అడ్డుకొని ఇబ్బందులకు గురి చేయడంతో స్థానిక నాయకులు పోలీసులకు సమాచారం చేరవేయడంతో పోలీసులు వచ్చి సర్ది చెప్పిన వినకుండా పోలీసులపై తిరగబడడంతో పాటు టిఆర్ఎస్ వాహన డ్రైవర్ ఎర్ర అనిల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు గ్రామంలో అనుమతితో నడుస్తున్న ఎన్నికల ప్రచార రథాలను ఎవరు అడ్డుకోవద్దని ఎస్ఐ జగదీష్ తెలిపారు...

ఎమ్మెల్యే శంకర్ నాయక్ తోనే నియోజకవర్గ అభివృద్ధి

నవతెలంగాణ-నెల్లికుదురు

మహబూబాద్ నియోజకవర్గం మహబూబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ పట్టుదలతోనే సమగ్రంగా అభివద్ధి చెందుతుందని జెడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు అన్నారు బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పొరపాటు వెంకటరెడ్డి అధ్యక్షతన బుధవారం కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరాడే సాధించుకున్న తెలంగాణ కెసిఆర్ సహకారంతో మహబాద్ నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయలను నిధులు తీసుకొచ్చి అన్ని రంగాలుగా అభివద్ధి చేస్తున్నాడని అన్నారు అంతేకాకుండా ప్రతి గ్రామానికి విద్య వైద్యం ఆరోగ్యం రోడ్లు మౌలిక వసతులను గుర్తించి పూర్తిస్థాయిలో అభివద్ధిపరిచేందుకు నిరంతరం కషి చేస్తున్నాడని అన్నారు ఈ నెల 27వ తేదీన జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసే సీఎం సభకు వేలాదిగా జనం తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి గడపకు చేరే విధంగా కషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు భీముడు బత్తిని అనిల్ గౌడ్ కసరబోయిన విజయ్ యాదవ్ ఎండి రహిమాన్ కాసం వెంకటేశ్వర రెడ్డి భోజ్య నాయక్ వెన్నాకుల శ్రీనివాస్ పులి రామచంద్రు చిర్రా ఏకాంతం గౌడ్ దాసరి ప్రకాష్ బొల్లు లింగమూర్తి ఆకుల జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయుడు కుటుంబానికి ఎమ్మెల్యే రెడ్యానాయక్ పరామర్శ

నవతెలంగాణ-నరసింహుల పేట

నర్సింహులపేట మండల 'జ్యోతి' పాత్రికేయుడు,స్టాంప్ వెండర్,సిరి డిజిటల్ స్టూడియో జాటోథ్ సంతోష్ తండ్రి జాటోథ్ మంగు హార్ట్ఎటాక్ తో ఆకస్మికంగా మరణించాడం తో తెలుసుకున్న డోర్నకల్ఎమ్మెల్యే రెడ్యా నాయక్ ఆ కుటుంబాన్ని పరామర్శించారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఘననివాలర్పించారు ఎమ్మెల్యే వెంట స్థానిక సర్పంచ్ దాస్ రోజు వెంకటేశ్వర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు పటేల్ రామన్న గౌడ్, సల్గు వెంకన్న, లక్ష్మణ్, దేవస్థానం చైర్మన్ రమేష్ బాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు కే జగదీశ్వర్ తో పాటు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు, అనంతరం మండల ప్రెస్ మిత్రులు ఆ కుటుంబాన్ని పరామర్శ జరిగింది ఈ కార్యక్రమంలో మండల ప్రెస్ మిత్రులు అందరూ పాల్గొన్నారు.



డయల్ 100 కాల్ పై వెంటనే స్పందించాలి: ఎస్పీ సంగ్రామ్ సింగి జీ పాటిల్

నవతెలంగాణ-మహబూబాబాద్



డయల్ హండ్రెడ్ కాల్ పై పోలీసులు వెంటనే స్పందించాలని జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ పోలీస్ అధికారులను ఆదేశించారుమహబూబాబాద్ జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగి జీ పాటిల్ మహబూబాబాద్ రురల్ పోలీస్ స్టేషన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించి. రిసెప్షన్ పరిసర ప్రాంతాలను పరిశీలించి ఆన్ లైన్ లో పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటాను, మరియు పిటిషన్ ఫైల్ లో ఉన్న ఎంక్వేరి రిపోర్ట్ ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్లో నమోదయిన గ్రేవ్, నాన్ గ్రేవ్ సిడి ఫైల్స్ ను పరిశీలించి, పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా పూర్తిచేయాలని ప్రతి సిడి ఫైల్ లో ప్లాన్ ఆఫ్ యాక్షన్, క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ గురించి సూచనలు చేశారు. సిసిటిఎన్ఎస్ ప్రాజెక్టులో నమోదు చేస్తున్న ఎఫ్ఐఆర్, సిడిఆర్, పార్ట్ వన్, పార్ట్ టు, డిమాండ్ డైరీ, చార్జిషీట్, ఇంటరాగేషన్ రిపోర్ట్, ను ఆన్ లైన్లో పరిశీలించారు. టీఎస్ కాప్ డయల్ 100, ఈ పెట్టి కేసులు, ఎఫ్ఆర్ఎస్ తదితర అప్లికేషన్లను, మరియు స్టేషన్ రికార్డ్స్ ను, పరిశీలించి, వర్టికల్ వారిగా విధులు నిర్వహించడంవల్ల సంబంధించిన వర్టికల్ లో పరిజ్ఞానం పెరిగి రెట్టింపు ఉత్సాహంతో పని చేయడం జరుగుతుందని తెలిపారు. 5%ం% విధానాన్ని అమలు పరిచిన తీరును పరిశీలించారు డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24 ఇన్టూ 7 గస్తీ నిర్వహించాలని సూచించారు, మరియు పాత నేరస్థుల పై నిఘా పెట్టవలేను, రాత్రి వేళలో పెట్రొలింగ్ పెంచి దొంగతనాలు జరగకుండా చూడాలని ఆదేశించారు, గ్రామ స్థాయిలో ప్రజలతో సత్సంబంధాలు కలిగి యుండి, తరచుగా గ్రామాలను సందర్శిస్తూ, అక్కడి వారి సమస్యలు తెలుసుకుంటు వారి మౌలిక అవసరాలు పోలీసు శాఖ నుండి చేయవలసిన సహాయం పై పై అధికారులకు సమాచారం అందజేస్తూ సమాచార సేకరణ చేయాలి అని తెలిపారు. అలాగే పోలీసు సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. కమ్యూనిటీ పోలిసింగ్ మరియు ఫ్రెండ్లీ పోలిసింగ్ విధానన్ని అమలు పరచాలని ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని అన్నారు. డీఎస్పీ సత్యనారాయణ, రూరల్ సీఐ రమేష్, ఎస్.ఐ రామ్ చరణ్ సిబ్బంది ఉన్నారు.

యధేచ్చగా రేషన్ బియ్యం క్రయవిక్రయాలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ఎవరెన్ని చెప్పినా రేషన్ బియ్యం క్రయ విక్రయాలు మాత్రం ఆగడం లేదు. బహిరంగ మార్కెట్లో అవి యధేచ్చగా జరిగిపోతున్నాయి. విక్ర యించే వారికి, కొనుగోలు చేసే వారికి ఈ అక్రమ దందాలో రేషన్ డీలర్లే కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తుంది. అందుకు గాను వారికి తృణమో, ఫణమో ముట్టకపోదు. రేపో ఎల్లుండో సన్న బియ్యం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ అయితే ఈ దందా మరింత పటిష్టంగా తయారవుతుందంటున్నారు. పలు చోట్ల బియ్యం వ్యాపారులు యధేచ్చగా ఈ దందాకు పాల్పడుతున్నా అన్ని తెలిసిన అధికారులు మాత్రం స్పందించడం లేదు. ఇందుకు ఉన్న కారణాలేంటో వారికే తెలియాలి. రేషన్ బియ్యం అక్రమ దందా రెండు విధాలుగా సాగుతోంది. కొంత మంది గ్రామాల్లో, బార్డుల్లో, కాలనీల్లో తిరు గుతూ కార్డు యాజమానుల వద్ద రేషన్బియ్యాన్ని సేకరించి వ్యాపారులకు విక్రయిస్తారు. వారు కూడా ఇక్కడ దోపిడీకి గురవుతున్నారనే చెప్పారు. టోకుగా కొనుగోలు చేసే వ్యాపారులకే లాభంలో సింహభాగం దక్కుతోందని చెబుతున్నారు. రెండో రకం దందాలో వ్యాపారులకు, కార్డు యాజమానులకు రేషన్డీలర్లే మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్నారు. ఇందుకు గాను వారికి భారీగానే కమీషన్ ముడుతున్నట్లు ప్రచారం ఉంది. గ్రామాల నుండి, కాలనీల నుండి బియ్యం సేకరించిన వారు, డీలర్లు కూడా బియ్యాన్ని కొనుగోలు చేసే టోకు వ్యాపారులకు విక్రయిస్తున్నారు.జనగామ పట్టణంలో ఎక్కడెక్కడ కొను గోలు చేస్తున్నారో తెలిసినప్పటికీ సంబంధిత అధికారులు తేలుకుట్టిన దొంగల్లా వ్యవహరిస్తున్నారనే అరోపణలున్నాయి. టోకు వ్యాపారుల నుండి భారీగానే వారికి నెల నెల అందుతున్నట్లు చెప్పుకుంటున్నారు. టోకు వ్యాపారులు వారానికి రెండు డిసిఎంల చొప్పున కాకినాడ రేవుకు తర లిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తుంది. ఇటీవలనే ఇటువంటి లోడును జిల్లా పోలీసులు పట్టుకున్న సంగతి తెలిసిందే. రేషన్ బియ్యం విక్రయించినా, కొనుగోలు చేసినా కేసులు నమోదు చేస్తామని గతంలో పోలీసులు, సివిల్ సప్లై అధికారులు హెచ్చరించడంతో కొంతకాలంగా ఈ దందా సద్దు మణిగినట్లుగా కనిపించింది. కాని ఇటీవల రేషన్ బియ్యం క్రయవిక్రయాలు జోరుగానే సాగుతున్నాయని చెబుతున్నారు. అధికారులంతా ఈ నెల రోజుల పాటు ఎన్నికల విధుల్లో తలమునకలై ఉంటుండడంతో టోకు వ్యాపారుల దందా యధేచ్చగా సాగుతోందంటున్నారు.

పతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు: మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.మండలంలోని పెద్ద మంగ్యా తండాకు చెందిన 70 మంది వివిధ పార్టీల కార్యకర్తలు సర్పంచ్ జాటోతు శారదా రమేష్ ఆధ్వర్యంలో బుధవారం పాలకుర్తి లో బీఆర్ఎస్లో చేరారు.రాష్ట్ర మంత్రి దయాకర్ రావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల ముందు అందరు మీ ఇండ్ల ముందుకు వస్తారని.. 60 ఏండ్లలో చేయని అభివద్ధి ఇప్పుడు చేసి చూపెడుతామని ఎన్నో మాయ మాటలు చెబుతారన్నారు. ప్రతిపక్షాల మాయ మాటలు నమ్మి గోసప డొద్దన్నారు.రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రం ఏర్పాటుకు ముందు, ఆ తర్వాత పరిస్థితుల్లో మార్పును గ్రహించు కోవాలన్నారు. బీఆర్ఎస్ పటిష్టతకు పాటుపడే వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేసి రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కషి చేయాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ దశాబ్దాల పాలనలో అన్యాయానికి గురైన తెలంగాణ.. తొమ్మిదేండ్ల కేసీఆర్ పాలనలో దేశంలోనే నంబర్వన్గా నిలిచిందన్నారు. అభివద్ధి కొనసాగాలంటే అక్కడ కేసీఆర్ ఉండాలని.. ఇక్కడ (పాలకుర్తిలో) దయన్న ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు కుర్ర శ్రీనివాస్, ఉప సర్పంచ్ తుకారాం, గ్రామ అధ్యక్షుడు లచ్చిరాం, పీఏసీఎస్ డైరెక్టర్ టీకూ నాయక్, నాయకులు రాకేష్, దేవేందర్, యాకూబ్, రమేష్, శ్రావణ్, ప్రవీణ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఎర్రబెల్లిని పాలకుర్తి నుంచి పర్వతగిరికి పంపించాలి: ఇన్ఛార్జ్ ఝాన్సీ రెడ్డి



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి బెదిరింపులకు గురి చేస్తున్న ఎర్రబెల్లిని ఈ ఎన్నికల్లో ఓడించి పాలకుర్తి నుంచి పర్వతగిరికి పంపించాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి స్పష్టం చేశారు.మండలంలోని భోజ్యా తండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో పార్టీలో చేరిన కార్యకర్తలకు ఝాన్సీ రెడ్డి కండువాలు కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దయలేని దయాకర్ రావు మాటలు మరోసారి నమ్మి మోసపోతే గోసపడక తప్పదని, దయాకర్ రావు జిమ్మిక్కులు, తాయిలాలకు ఆశపడితే మరో ఐదేళ్లు గోసపడక తప్పదని ఆమె అన్నారు. నియోజకవర్గంలో సరైన విద్యా వసతులు వైద్య వసతులు కరువయ్యాయని, గడిచిన 15 ఏళ్లలో దయాకర్ రావు చేసింది శూన్యమని, 30 సంవత్సరాల క్రితం నుండి తాను ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేశానని, గిరిజన తండాల దుస్థితి చూస్తుంటే బాధ కలుగుతుందని ఆమె అన్నారు. ప్రజలు తమ భవిష్యత్తును ఆలోచించుకొని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆమె కోరారు. అధికారం ఎప్పుడు శాశ్వతం కాదని, దయాకర్ రావు బెదిరింపులకు అధికార పార్టీ బెదిరింపులకు ఎవరు భయపడాల్సిన పనిలేదని, అండగా ఉంటూ అందరినీ కాపాడుకుంటానని కార్యకర్తలు అధైర్య పడాల్సిన అవసరం లేదని, కార్యకర్తల జోలికొస్తే సహించేది లేదని ఆమె హెచ్చరించారు. మంత్రి ఎర్రబెల్లి కాంగ్రెస్ కార్యకర్తలపై కేసులు పెట్టి బెదిరించి భయభ్రాంతులకు గురిచేసి గెలవాలని చూస్తున్నాడన్నారు. ఈకార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, మహిళా నాయకురాలు మాలోతు సునీత, రెడ్డి కుంట తండా సర్పంచ్ జగ్గా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

నవతెలంగాణ-పెద్దవంగర



బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడు కుంటామని మండల అభివద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ అన్నారు. మండల కేం ద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన ఈదురు బిక్షం (68) అనారోగ్యంతో మంగళవారం మతి చెందారు. విషయం తెలుసుకున్న శర్మ, మతుడి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్ని విధాల అండగా ఉంటుం దన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కార్యకర్తలను ఆపదలో ఆదుకుంటున్నారని చెప్పారు. ఆయన వెంట ఎంపీటీసీ సభ్యులు ఏదునూరి శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిలుక బిక్షపతి, పీఏసీఎస్ డైరెక్టర్ అనపురం రవి గౌడ్, యాదవ సంఘం నాయకులు నిమ్మల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సభ్యులు జలగం బక్కమ్మ సోమయ్య, నాయకులు చిలుక పస్తాల వెంకటయ్య, వీరభద్రి, ఎడ్ల యాకూబ్ రెడ్డి, చిలుక సిద్దు, జలగం యాకయ్య, దంతాలపల్లి ప్రశాంత్, ఓరుగంటి మహేష్, చిలుక మహేష్, చిలుక సందీప్, చెరకు పెద్ద యాకన్న తదితరులు ఉన్నారు.

ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలి రావాలి

నవతెలంగాణ-ఇనుగుర్తి

ఇనుగుర్తి ప్రభాతవార్త అక్టోబర్ 25 ఈనెల 27వ తేదీన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరగబోవు కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ కు భారీగా తరలిరావాలని ఇనుగుర్తి మండల కేంద్రంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆదేశాల మేరకు ఉమ్మడి ఇనుగుర్తి గ్రామ ఎన్నికల ఇంచార్జి కేసముద్రం మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీ జాటోత్ హరీష్ నాయక్, కేసముద్రం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎం.డీ నజీర్ అహ్మద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు బహిరంగ సభకు కార్యకర్తల తరలింపుకై సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి..బూత్ కమిటీల ఇంచార్జులు, సభ్యులతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, సర్పంచ్ దార్ల రామ్మూర్తి, ఉప సర్పంచ్ గుండ్రపల్లి దేవేందర్, ఎంపీటీసీ పింగిలి రజిత శ్రీనివాస్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య కార్యదర్శి గండు నాగన్న గౌడ్, ఉమ్మడి గ్రామపంచాయతీ సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు, యూత్%a%సోషల్ మీడియా %a% మైనార్టీ మండల ఇంచార్జిలు, బూత్ కమిటీల ఇంచార్జులు, సభ్యులు, పార్టీ యూత్, అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, కమిటీ సభ్యులు, సోషల్ మీడియా టీం పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ కాలువలో మృతదేహం లభ్యం

నవతెలంగాణ-పెద్దవంగర



మండల పరిధిలోని పోచంపల్లి గ్రామ శివారు ఎస్సారెస్పీ కాలువలో మంగళవారం రాత్రి ఓ యువకుడి మృతదేహం కొట్టుకువచ్చినట్లు పోలీసులు గుర్తించారు. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం.. జనగాం జిల్లా, పాలకుర్తి మండలం, వల్మిడి గ్రామానికి చెందిన దండెంపల్లి శివ (31) హైదరాబాద్ లో కారు డ్రైవర్ గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ నెల 23 న సద్దుల బతుకమ్మ వేడుకల కోసం మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు పట్టణ కేంద్రంలోని మేనమామ అయిన మంగలపల్లి ఉప్పలయ్య ఇంటికి వచ్చాడు. శివ తన బంధువైన మంగలపల్లి ప్రవీణ్ తో కలిసి ద్విచక్ర వాహనం పై నాంచారి మడూర్ కు వెలుతున్న క్రమంలో మార్గమధ్యంలోని ఎస్సారెస్పీ కాలువలోకి బహిర్భూమికి వెళ్లి గల్లంతయ్యాడు. ప్రవీణ్ కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో ఆచూకీ లభించలేదు. గల్లంతైన శివ మృతదేహం మండలంలోని పోచంపల్లి గ్రామ శివారు ఎస్సారెస్పీ కాలువలో లభ్యమైందని ఎస్సై తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడి తల్లి అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పేద కుటుంబాలకు మహాత్మ హెల్పింగ్ హాండ్స్ చేయూత


నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన 22 మంది పేద కుటుంబాలకు మహాత్మ హెల్పింగ్ హాండ్స్ అండగా నిలిచి చేయూత అందించిందని మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ తెలిపారు. దసరా పండుగను పురస్కరించుకొని బుధవారం వావిలాల గ్రామంలో పేదలకు ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబాలను ఆదుకునేందుకు మహాత్మా హెల్పింగ్ హాండ్స్ కృషి చేస్తుందని తెలిపారు. శీల అశోక్, పెండ్లి సంపత్, నల్లపు రాజశేఖర్, డాక్టర్ శ్రీనివాస్ లు సహాయాన్ని అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంట రవిందర్, ఉన్నత పాఠశాల చైర్మన్ లింగయ్య ప్రాథమిక పాఠశాల చైర్మన్ కూనబోయిన కుమార్ ,శీల అశోక్,శరత్ రెడ్డి ,నల్లపు రాజశేజర్ ,మహంకాళి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటోగ్రాఫర్ల ఆర్థిక సాయం

నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని మంచుప్పుల గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ కాకర్ల రమేష్ మాతృమూర్తి వెంకటమ్మ ఇటీవలే మృతి చెందడంతో బుధవారం ఫోటోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందించారు. వెంకటమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షుడు జీడీ సంజయ్, ప్రదీప్ కుమార్, వర్ధమాన్ శ్రీను, గజ్జి రాజు, నరేష్, శేఖర్ లు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి నేతల పరామర్శ

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చనపేట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి తండ్రి గంగం రాంరెడ్డి పరమ పదించారు..వారి పార్థివదేహానికి జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డిపూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, ఈదులకంటి ప్రతాప్రెడ్డిలు వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యాన్ని చెప్పారు. కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యాన్ని కలిగించాలని బచ్చన్నపేట ప్రెస్ క్లబ్ తరపున ఆ భగవంతుని కోరుకున్నారు. వీరి వెంట సర్పంచులు నరెడ్ల బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-లింగాలఘనపురం

నేలపోగుల గ్రామంలో గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నటువంటి జనగాం నర సయ్య తుది శ్వాస వీడడం జరిగింది. బుధవారం ఈవిషయం తెలుసుకున్న సర్పంచ్ దూసరి గణపతి జనగాం నరసయ్య కుమారులు అబ్బసాయిలను యాదగిరి పరామర్శించి రూ.ఐదు వేల ఆర్థికసాయం అందజేశారు. సర్పంచ్ దూసరి గణపతి వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ నిచ్చారు. ఈకార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభాకర్, మాజీ సర్పంచ్ దూసరి ఉపేందర్, సీనియర్ నాయకులు హరికృష్ణ, కందగట్ల సుదర్శన్, జనగాం భిక్షపతి, జనగాం సోమయ్య, ఆకుల వెంకటేష్, సిద్దిని వెంకన్న, సముద్రాల రమేష్, పెంటయ్య గుగ్గిళ్ళ రాజు, పల్నాటి మల్లేష్, జనగాం మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

నిజాం చెరువు వద్ద గుర్తు తెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నిజాం చెరువు నీటిలో బుధవారం గుర్తుతెలియని మగ వ్యక్తి మతదేహం లభ్యమైనది మహబూబాబాద్ టౌన్ సి ఐ సతీష్ తెలిపారు . వయసు సుమారుగా 40-45 సంవత్సరాలు ఉంటుందని తెలిపారు సమాచారం రాగానే టౌన్ పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని మతదేహాన్ని మానుకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి శవ పరీక్ష గదిలో ఫ్రీజర్ లో శవాన్ని భద్రపరచమైనది తెలిపారు.ఎవరైనా గుర్తు పడితే మహబూబాబాద్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలియ పరిచ్చినారు. ఈ సమాచారాన్ని తెలిసిన వారందరు కూడా వెంటనే భాద్యతగా అన్ని వాట్సాప్ గ్రూప్ లకు పంపి దర్యాప్తు కు సహాయపడగలరని విజ్ఞప్తి చేశారు.సెల్ నెంబర్ 8712656930,8712656934లేదా డయల్ 100. సమాచారం ఇవ్వాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
గురువారం | అక్టోబర్ 26 2023 | www.navatelangana.com

డాక్టర్ సత్యంకు సేవారత్న నేషనల్ అవార్డు-2023

నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తికి చెందిన డాక్టర్ గౌరిశెట్టి సత్యనారాయణకు బహుజన సాహిత్య అకాడమీ వారు సేవారత్న నేషనల్ అవార్డు-2023 ప్రకటించారు. అక్టోబర్ 15వ తేదీన న్యూఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా బహుజన రైటర్స్ 5వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యు.సుబ్రహ్మణియన్ చేతుల మీదుగా డాక్టర్ సత్యం అవార్డును అందుకున్నారు. ఈ అవార్డు ప్రధానోత్సవంలో ఢిల్లీ రాష్ట్ర అధ్యక్షుడు మన్వీర్‌సింగ్‌పర్చా, నేషనల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.విజయలలిత, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఎం.గౌతమ్, పంగ కుఎమారస్వామిలతో పాటు ఇండియాలోని 27 రాష్ట్రాల నుంచి వెయ్యి మంది డెలిగెట్స్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ప్రతి యేట బహుజన సాహిత్య అకాడమి వారు ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, కవులకు, రచయితలకు, స్వచ్ఛంద సంస్థలకు అందజేస్తున్న ఈ అవార్డుకు హసన్‌పర్తి నుంచి సంఘ సేవకుడిగా డాక్టర్ గౌరిశెట్టి సత్యనారాయణ ఎంపికకావడం పట్ల గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కందుకూరి సంజీవ్, వారాల సంఘం రాష్ట్ర నాయకులు పావుశెట్టి వెంకటేషం, గుండమీది రవీందర్, జిల్లా అధ్యక్షుడు పావుశెట్టి నర్సింహరాములు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డ నగదు



నవతెలంగాణ-మట్టెవాడ

సార్వత్రిక ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా నగదు నియంత్రణ కోసం పోలీసులు విస్తతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు ఈ తనిఖీల్లో భాగంగా వరంగల్ డివిజన్ పరిధిలో మూడు స్టేషన్లలో సిఐల ఆధ్వర్యంలో పోలీసులు తూర్పు నియోజకవర్గంలో కార్లను ద్విచక్ర వాహనాలను ఆపి తనిఖీలను విస్తతంగా నిర్వహిస్తున్నారు. తనిఖీల్లో భాగంగా బుధవారం మట్టేవాడ సిఐ ఎన్.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎంజీఎం కూడలి లో ఉదయం 11 గంటల నుంచి 1 గంట వరకు జరిపిన వాహన తనిఖీ లో నిర్వహించగా గోపాలస్వామి గుడి ప్రాంతానికి చెందిన దేవులపల్లి రామకృష్ణ వద్ద సరైన ఆధారాలు చూపని రూ.90వేల నగదు లభించింది. లభించిన నగదుకు పంచనామ వ్రాసి సిజ్ చేసిన పోలీసులు అతనికి తగిన రసీదును ఇచ్చి సీజ్ చేసిన నగదును తదుపరి విచారణ కోసం వరంగల్ డీజీఎంసికి అప్పగించారు. ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోచంమైదాన్ కూడలిలో పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో షేక్ వసిం కు చెందిన వెహికల్ నెంబర్ టీ ఎస్ 24 ఎం 5008 కారులో రూ.4,66,050లు నగదు లభించింది దీనిపై పోలీసులకు సరైన ఆధారాలు చూపించకపోవడంతో లభించిన నగదును సీజ్ చేసి షేక్ వాషింగ్ కు రసీదును అందజేసి తదుపరి విచారణ నిమిత్తం ఎస్ ఓ పి వరంగల్ జిల్ల గ్రీవెన్స్ మైనారిటీ సెల్ కు అప్పగించారు.

ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేద్దాం

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆరూరి రమేష్



నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట నియోజకవర్గంలోని బట్టుపల్లిలో నిర్వహించబోయే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని వర్ధన్నపేట శాసనసభ్యులు, వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆరూరి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ లక్ష మందితో వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభను నిర్వహించబోతు న్నామని ఈ కార్యక్రమానికి సీఎం, బిఅర్ఎస్ అధినేత కేసీఆర్ రానున్నారని అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమం కోసం అభివద్ధితోపాటు, అనేక సంక్షేమ పథకాలను ఇచ్చిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిది సీఎం కేసీఆర్‌దన్నారు. అభివృద్ధి ప్రధాత ఈ కార్యక్రమానికి రానున్నారని అత్యధిక సంఖ్యలో ప్రజలు, లబ్ధిదారులు పాల్గొననున్నారని ఇందుకోసం యువతీయువకులు,పార్టీ నాయకులు వస్తున్నారని అన్నారు. సభ స్థలంలో రెండు దిక్కుల పార్కింగ్ ప్రదేశాలను,హెలి ప్యాడ్ ను ఏర్పాటు చేసినందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు. 10 ఏళ్లలో ఎంతగానో వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివద్ధి చేశానని, భారీ మెజారిటీ ఇచ్చినటువంటి కార్యకర్తలకు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. నిత్యం ప్రజల్లో ఉండేటువంటి నాయకుడినే ప్రజలు నమ్ముతారని అన్నారు. నన్ను మరోమారు ప్రజలు ఆశీర్వదిస్తారనే ధీమాను వ్యక్తం చేశారు.

బీఎస్‌పీ మేనిఫెస్టో బడుగుల భవిష్యత్‌కు భరోసా

నవతెలంగాణ-నర్సంపేట



బీఎస్‌పీ రాష్ట్ర మేనిఫెస్టో బడుగుల భవిష్యత్‌కు బాసటగా నిలుస్తుందని బీఎస్‌పీ రాష్ట్ర కార్యదర్శి, నర్సంపేట ఇన్‌చార్జి డాక్టర్ గుండాల మధన్ కుమార్ అన్నారు. గురువారం బీఎస్‌పీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మధన్‌కుమార్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం అవినీతిమయమైందని మరోసారి ఎన్నికల తాయిలాలకు ప్రజలు మోసపోవద్దన్నారు. నమ్మించి మోసం చేయడంలో కేసీఆర్‌కు మించిన వారు లేరని విమర్శించారు. ఉద్యోగానికి స్వస్తీపలికి బడుగులకు రాజ్యాధికారం దక్కాల లక్ష్యంతో ముందుకు సాగుతున్న బీఎస్‌పీ రాష్ట్ర నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు బాసటగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఉండడాని కి ఇళ్లు, తినడానికి తిండి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న బీఎస్‌పీ 10ప్రధాన హామీలతో కూడిన మేనిఫెస్టో గొప్పదన్నారు. భవిష్యత్‌కు భరోసానిచ్చే బీఎస్‌పీకి పట్ట కట్టాలన్నారు. త్వరలో నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధిపై బీఎస్‌పీ ప్రత్యేక మేనిఫెస్టోను విడుదల చేస్తామన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ సమావేశంలో బీఎస్‌పీ నాయకులు బుర్రిసాగర్, మాసాని రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జి దయాకర్, జిల్లా ఈసీ మెంబర్ ఒంటరి రాములు, శ్రీకాంత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ అనురాగాలతో జీవించాలి : బిషప్ జయరావు పాలిమేర

నవతెలంగాణ-ధర్మసాగర్



ప్రతి ఒక్కరు సమాజంలో ఆత్మీయ అనురాగంతో జీవించాలని ఏలూరు బిషప్ జయరావు పొలిమేర సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని పొలిమేర యోబు, మరియా గార్ల జ్ఞాపకార్థంగా వారు, కుటుంబ సభ్యులు నిర్మించిన నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పూజ బలిని సమర్పించిన అనంతరం సంఘాన్ని,ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రతీఒక్కరు ఈ సమాజంలో జీవించినంత కాలం ఉన్నతమైన జీవితాన్ని జీవించాలన్నారు. ప్రతి ఒక్కరూ అలాంటి జీవితాన్ని సార్థకం చేసుకోవాలని సూచించారు. మానవ జీవనం గడపడం ప్రతి ఒక్కరి అదృష్టమన్నారు. ఈ లోకంలో ఒకరినొకరు గౌరవించుకుంటూ, ప్రేమానురాగాలతో జీవించడం మంచిది అన్నారు. కుటుంబాలలో ఒకరినొకరు అర్థం చేసుకుంటూ వచ్చే కష్టనష్టాలను ఎదుర్కొంటు ముందుకు సాగాలన్నారు. అలా మా తల్లి దండ్రులు అయినా పొలిమేర యోబు, మరి యా వారి జీవితాలు కొనసాగించి నన్ను ఈ గొప్ప స్థితిలో నిలిపిన ఘనత వారికి, ఆ భగవంతుడికి దక్కుతుందన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ అభ్యర్థి సింగపురం ఇందిరా, హనుమకొండ బిజెపి పార్టీ అభ్యర్థి రావు పద్మ, ను ప్రత్యేకంగా ఆశీర్వదించి, వారికోసం ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య,గ్రామ పుర ప్రముఖులు బిరుదరాజు కాంతంరాజు, విచారణ గురువులు జోసెఫ్, స్థానిక గురువులు గంగారపు అనిల్, మాచర్ల నవీన్, గంగారపు నవీన్, గంగారపు సురేష్, ఎర్ర సురేష్, గ్రామస్తులు గంగారపు కమలాకర్,పోలుమారి గోపాల్, గంగారపు అమృతరావు, గుర్రపు ప్రసాద్, బొడ్డు లెనిన్, అంకం రాజమణి, సంఘస్తులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సుమతిరెడ్డిలో అభిజ్ఞాన్-2.0 పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని అనంతసాగర్ సుమతిరెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఐట్రిపుల్ఈ స్టూడెంట్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ప్రతి యేట నిర్వహించే నేషనల్ లెవల్ టెక్నికల్ ఈవెంట్ అబిజ్ఞాన్-2.0 పోస్టర్‌ను బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.రాజశ్రీరెడ్డి, స్టూడెంట్ బ్రాంచ్ అడ్వైజర్ మూల రాముతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే నెల 16, 17, 18వ తేదీల్లో అబిజ్ఞాన్-2.0కార్యక్రమం జరుగుతుందని ఐటీసర్వీస్ మేనేజ్‌మెంట్, డేటా మైనింగ్, సాఫ్ట్ వేర్ టెస్టింగ్ యూసింగ్ ఆర్టిఫిషియల్ ఇంట లిజెన్స్, క్లౌడ్ బేస్‌డ్ ఎలక్ట్రానిక్ మోడల్ రికార్డ్స్, సోషల్ ఎంటర్‌ప్రిన్యూర్‌షిప్ అంశాలపె సదస్సు ఉంటుందన్నారు.

ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

వరంగల్ సీపీ అంబర్ కిశోర్‌ఝా

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఎన్నికల నిర్వహణలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ నగర పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్‌ఝా అన్నారు. హసన్‌పర్తి పోలీసు స్టేషన్‌ను వరంగల్ నగర పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్‌ఝా బుధవారం అకస్మికంగా తనిఖీ చేశారు. అడుగడుగునా పరిశీలించి పలు సూచనలు చేశారు. పోలీసు స్టేషన్‌లోని రికార్డుల క్రమబద్ధీకరణ, సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. పోలీసుస్టేషన్‌లో పచ్చధనం, పరిశుభ్రతను చూసి ఆయన పోలీసు సిబ్బందిని అభినందించారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీసు స్టేషన్ పరిసరాలను యూఐ ఫైల్స్, పెండింగ్ ట్రైల్ ఫైల్స్ అన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపిని అభినందించారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిశోర్‌ఝా మాట్లాడుతూ ఎన్నికలలో పూర్తిగా నిష్పక్షపాతంగా వ్యవహరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ధైర్యంగా ప్రజలకు ఓటు వేసే వాతావరణం కల్పించడమే కాకుండా తగిన రక్షణ ఇవ్వాలన్నారు. రాబోయే ఎన్నికల గురించి అప్రమత్తంగా వ్యవహరించి ఎప్పటికప్పుడు తగిన సమాచారాన్ని సేకరించి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద తగినజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాజకీయ పార్టీల ప్రచారాలు, వాటి వల్ల ప్రజలకు కలిగే ఇబ్బందులను నివారించి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సీపీ వెంట కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజు, ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి, ఎస్సైలు రాజు, అశోక్, వలీ, సురేష్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

పోలీసులు అప్రమత్తంగా ఉండాలి : కేయూ సీఐ

నవతెలంగాణ-హసన్‌పర్తి

రాబోయే ఎన్నికల్లో అరాచక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కేయూ ఇన్‌స్పెక్టర్ ముసుకు అబ్బయ్య పోలీసులకు, ప్రజలకు సూచించారు. కాకతీయ యూనివర్సిటీ పోలీసు స్టేషన్ పరిధి గోపాలపూర్ క్రాసు రోడ్డు నుంచి భీమారం రాధిక ఆసుపత్రి వరకు కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని వర్గాల ప్రజలకు పోలీసులతో సహకరించాలన్నారు. అపరిచిత వ్యక్తులు, ఆరాచక శక్తుల పట్ల ప్రజలు పోలీసులకు తగిన సమాచారాన్ని అందించి ఎన్నికలల్లో జరగబోయే అవాంతరాలను పసిగట్టి తగిన చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు నిర్భయంగా ఓటు వేసేందుకు పోలీసులు పూర్తి సహాయసహకారాలు అందిస్తారని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రాజుకుమార్, విజయ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలు స్వచ్ఛందంగా ఓటు వేయాలి

నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని సమస్యాత్మక గ్రామాలు అయిన మొగిలిచెర్ల, ధర్మారం, గీసుగొండ, మనుగొండలో మమునూరు ఏసిపి సతీష్ బాబు ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఏసిపి మాట్లాడుతూ ప్రజలందరు స్వచ్ఛందగా ఓటింగ్లో పాల్గొనాలని ప్రజలను కోరారు, ఈ కార్యక్రమంలో సీఐ రామకృష్ణ, ఎస్సై వెంకన్న,శ్వేత మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా దుర్గామాత శోభాయాత్ర

నవతెలంగాణ-ఆత్మకూర్

నవరాత్రులు ఎంతో భక్తి శ్రద్ధలతో విశేష పూజలను నిర్వహించి దుర్గామాత అనుగ్రహానికి పాత్రులు అయినారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం ముందు భజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపంలో తొమ్మిది రోజులపాటు విశేషాలంకరణలు రకరకాల నైవేద్యాలను అమ్మవారికి సమర్పించి భక్తులు అమ్మవారి అనుగ్రహం పొందారు. దసరా పర్వదినం ముగిసిన మరుసటి రోజైన ఉదయం వేద పండితులు ఆరుట్ల మాధవ మూర్తి పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు వాడవాడలా శోభయాత్ర నిర్వహించి ఆత్మకూరు పెద్ద చెరువులో దుర్గామాత దీక్షాపరులు, భక్తులు నిమజ్జనం చేశారు.

13
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
గురువారం | అక్టోబర్ 26 2023 | www.navatelangana.com

ఘర్షణలో ఇరువురికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-పర్వతగిరి

ఇరువురు వ్యక్తులు ఘర్షణ పడి పరస్పరం దాడి చేసుకోవడంతో తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం రాత్రి మండల కేంద్రంలో జరిగింది. ఎస్ఐ వీరభద్రరావు వివరాల మేరకు మండల కేంద్రానికి చెందిన జూలపల్లి దేవేందర్ రావు,రవీందర్ రావు అన్నదమ్ములు. వీరు ఇరువురుకి గతంలో నుండి ఆస్తితగాదాలు ఉన్నాయి. పోలీస్ స్టేషన్ తో సహా కోర్టులోను కేసులు నడుస్తున్నాయి. ఈ క్రమంలో మంగళవారం రాత్రి రవీందర్ రావు పై దేవేందర్‌రావు కొడుకు బుచ్చిరామారావు రాళ్లతో దాడి చేశాడు. పరస్పరం ఇద్దరు గొడవపడి ఘర్షణకు దిగడంతో రవీందర్రావు తలపగిలి తీవ్ర రక్తస్రావం అయింది. వెంటనే స్థానిక ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స చేయించుకుని మెరుగైన చికిత్స కోసం హనుమకొండలోని ప్రైవేట్ ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. రవీందర్ రావు కుమారుడు రాజేష్ కుమార్ ఫిర్యాదు మేరకు బుచ్చి రామారావు అతని కుమారుడు రీతు రావు పై హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు. ఇది ఇలా ఉండగా దాడిలో బుచ్చి రామారావుకు సైతం తీవ్ర గాయాలు అయ్యాయి. ఆయనను చికిత్స నిమిత్తం హైదరాబాదులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లోకి చేరిక



నవతెలంగాణ-ఐనవోలు

మండలం కక్కిరాలపల్లి కి చెందిన కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే 100మంది కాంగ్రెస్, బిజెపి కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బిజెపి మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ అజీమ్, జంపాల సుమన్, హనీఫ్, అఫ్రోజ్, పొన్నగోపాల్, తోట రవి, తదితరులకు కండువా కప్పిన ఎమ్మెల్యే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నానన్నారు. ప్రజాసంక్షేమమే ఎజెండాగా బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, జెడ్పీ వైస్‌చైర్మన్ గజ్జల రాములు,జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఉస్మాన్ అలీ,మండల పార్టీ అధ్యక్షులు పోలేపల్లి శంకర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ కంజర్ల రమేష్, ఎంపిటిసి రమేష్,ఉపసర్పంచ్ బొల్లం ప్రకాష్ రైతు సమన్వయ సమితి కో-ఆర్డినేటర్ పడిదెల సమ్మారావు, అబ్బాస్ అలీ,గ్రామ పార్టీ అధ్యక్షులు యాకయ్య, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుండి బీజేపీలో చేరిక

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని సర్వపూర్‌కు చెందిన బీఆర్ఎస్ వార్డు సభ్యులు భోగి రాములు, భోగి కొమురయ్యలతో పాటు 10 మంది యువకులు బుధవారం పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కాళి ప్రసాద్ రావు, భోగి లక్ష్మయ్య, గోనెల కోటేశ్వర్. దండు సురేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ మోటర్ మాయం

నవతెలంగాణ-ఖానాపురం

గుర్తుతెలియని వ్యక్తులు విద్యుత్ మోటర్ దొంగిలించిన ఘటన మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో నెలకొన్నది. వివరాల ప్రకారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నీళ్ల సంపు ద్వారా వాటర్ ట్యాంక్ లకు నీళ్లు సరఫరా చేయుటకు విద్యుత్ మోటార్ ను నీళ్ల సంపులో బిగించారు. దసరా పండుగ రావడంతో గత మూడు రోజులు సెలవు దినాలు అవడం కారణంగా కార్యాలయం నిర్మానుష్యంగా ఉండడంతో అదునుగా చేసుకున్న గుర్తుతెలియని వ్యక్తులు నీళ్ల సంపులోని విద్యుత్ మోటర్ ను దొంగలించారు. స్థానిక ఎస్సై మాధవ్‌కి సమాచారాన్ని అందించగా స్పందించిన ఎస్సై ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వివిధ గ్రామాల నుండి బీఆర్ఎస్, బీజేపీల నుండి నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరారు. మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజక వర్గం నాయకులు, రిటైర్డ్ సిపికేఆర్.నాగరాజు చేతుల మీదుగా కాంగ్రెస్ కం డువాలు కప్పుకున్నారు. చింత నెక్కొండ, రావూర్, నారాయణపురం, వడ్లకొండ, ఏబీతండా, చెరువు కొమ్ము తండా, శ్రీనగర్ గ్రామాల నుండి చేరారు. ఈ కార్యక్రమంలో ఏనుమాముల మార్కెట్ మాజీ డైరెక్టర్ సునీల్ రావు, ఎంపిటిసిలు బొట్ల మహేంద్ర, సరోజన లచ్చు నాయక్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు బిక్షపతి, ఎల్డీఎం చైర్మన్ కుందూరు వెంకట రెడ్డి, మాజీ జెడ్పిటిసి కమ్మ గాని ప్రభాకర్‌గౌడ్, పర్వతగిరి టౌన్ ప్రెసిడెంట్ కూసం రాంచందర్, మాధవరావు, జిల్లా కనకయ్య, చలపతిరావు యువకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం : నాయిని



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రజా దీవెన యాత్ర లో భాగంగా బుధవారం జి డబ్ల్యూ ఎం సి 57 వ డివిజన్ సమ్మయ్య నగర్ నుండి ప్రారంభమై ఇంజనీర్స్ కాలనీ, విద్యానగర్, కూడా కాలనీ,టీవీ టవర్, ప్రెసిడెన్సీ స్కూల్ రోడ్, సెయింట్ పీటర్స్ స్కూల్ లైన్, వెంకటరమణ కాలనీ నుండి సాగి లోకల్ డిపో గోకుల్ నగర్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో తెలంగాణాలో అభివద్ధి అంత ఒక కేసిఆర్ కుటుంబానికే పరిమితమైంది అని నీళ్ళు, నిధులు, నియమాకాలంటూ అధికారంలోకి వచ్చాక తెలంగాణ ప్రభుత్వం వాటిని పూర్తిగా విస్మరించింది అన్నారు. మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేశారు అని మ్యానిఫెస్టోలో దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు ఇచ్చిన హామీలను పక్కన పెట్టి ఆర్భాటాలు, అబద్దాలు మాయమాటలతో పరిపాలన కొనసాగిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. తోమ్మిదేంట్ల పాలనలో ముఖ్యమంత్రి హోదాలో కే.సి.ఆర్ వరంగల్ కు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి అమలు కాలేదు అన్నారు వరంగల్ నగరాన్ని వాషింగ్టన్ చేస్తామంటూ కేసిఆర్ ఇచ్చిన హామీ ఏమైంది అని ప్రశ్నించారు. నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇళ్ళ నిర్మాణం కలగానే మిగిలింది అని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివద్ధి జరుగుతుంది అన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించింది కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు తమ శక్తి మేరకు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. రైతులకు వెన్నెముకగా నిలిచింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. మనం ఏదైనా సాధించుకోవాలన్న, దేశంలో, రాష్ట్రంలో అభివద్ధి జరగాలన్న ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. తెలంగాణా ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ, అలాంటి కాంగ్రెస్ పార్టీకి మనం పూర్వ వైభవం తేవాలంటే ఈ సారి జరిగే ఎన్నికల్లో మనం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అద్యక్షుడు బంక సతీష్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు బంక సంపత్ యాదవ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, ఎర్ర మహేందర్, మహమ్మద్ నజీర్, నాయిని ఉదయ్ రెడ్డి, పాల్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

'నరకాసుర వధ' ఉత్సవాలకు సహకరించాలని వినతి



నవతెలంగాణ-మట్టెవాడ

దీపావళి పండుగ సందర్భంగా చేసే ఏర్పాట్లకు సహకరించాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను బుధవారం కలిసి విజ్ఞప్తి చేశారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే నరకాసుర వద ఉత్సవాలకు తగిన ఏర్పాట్లుకు తాను శయా శక్తుల కృషి చేస్తానని ఉత్సవ కమిటీ హామీ యిచ్చారు. ప్రాచీన సాంప్రదాయాలను నేటి తరానికి తెలియజేయడానికి ఉత్సవాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కనుకుంట్ల రవి, అవునూరి రాముర్తి, వనం కుమార్, మరుపల్ల గౌతమ్, మాటేటి శ్యామ్, వంగరి సురేష్, అన్న కుమారస్వామి, కుడికాల సాంబశివరావు, పోలేపాక మల్లేశం, దూడ కొమురెల్లి, తౌటం నరసింహ, కొమ్ము రాజు, పొలం రంజిత్ లు పాల్గొన్నారు.

పలు పార్టీల నుండి దొంతి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం రెడ్లవాడ, గొట్లకొండ, అజ్మీరమంగ్యానాయక్ తండ, సాయిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో బుధవారం చేరారు. పార్టీలో చేరిన వారికి దొంతి కండువాలు కప్పి పార్టీలోకి ఆహానించ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు సంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కిఅశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, ఎస్టి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడ్యా తిరుమల్, సినియర్ నాయకులు దూదిమెట్ల కొమరయ్య, ఎంపీటీసీలు మాలోతు రవి, సరోజా శంకర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ బిచ్చు నాయక్, మాజీ సర్పంచ్ నైజాం, బానోతు శంకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోడ ప్రవీణ్, రాములు, రవి, యాకయ్య, మల్లయ్య, సంజీవరెడ్డి, బొల్లబోయిన సురేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఖానాపురం : మండలంలోని అయోధ్య నగర్ గ్రామంలోని పలు కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీని వీడి బుధవారం నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్‌రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరాయి. పార్టీలోకి వచ్చిన వారిని దొంతి మాధవరెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

చర్చి నిర్మాణానికి చేయూతనివ్వాలి



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొత్తగట్టు సింగారంలో నిర్మించనున్న క్రైస్తవ మందిర నిర్మాణానికి ఆర్థికంగా చేయూతనివ్వాలని బుధవారం వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతికి యూత్ సభ్యులు విన్నవించుకున్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం గ్రామయూత్ అధ్యక్షులు పెంబర్తి రామకృష్ణ, ఉపాధ్యక్షుడు నవీన్, సభ్యులు సుమన్, సిద్ధు, కపిల్‌లు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. దీనిపై జెడ్పీ చైర్‌పర్సన్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

బైక్ ర్యాలీని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట నుండి ఆరెపల్లి, కొత్తగట్టు సింగారం నుండి అన్ని గ్రామాల మీదుగా హుస్సేన్‌పల్లె వరకు కొనసాగనున్న బైక్‌ర్యాలీలో ప్రతిఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి బుధవారం తెలిపారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో భూపాలపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేసే విధంగా, గండ్ర సత్యనారాయణరావు గెలుపు కోరుతూ గురువారం కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న ద్విచక్ర వాహన ర్యాలీని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్రసత్యనారాయణరావు పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తారని తెలిపారు.